WANTED REPORTER
వాయిస్ టుడే దిన పత్రికకు మరియు
వాయిస్ టుడే ఛానల్‌కు జిల్లా ఇన్చార్జిలు,
నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు
మున్సిపల్, మండల్ రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి
7386416560, 9491006518

వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, ఏప్రిల్ 22, 2024
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 24న 'ఇంటర్', 25న 'జేఈఈ'.. మే మొదటివారంలో టెన్త్ ఫలితాలు

**హైదరాబాద్:** పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది విద్యార్థులకు ఇది శుభవార్తే. వచ్చే 15 రోజుల్లో ముఖ్యమైన పరీక్షల ఫలితాలు వెలువడనున్నాయి. దీనికోసం విద్యా శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 24వ తేదీన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు వెల్లడించనున్నారు. రెండేళ్లకు కలిపి మొత్తం 9.80 లక్షల మంది పరీక్ష రాశారు. వాస్తవానికి ఈ నెల 22నే ఫలితాలు వెల్లడించాలని అధికారులు అనుకున్నారు. అయితే - మిగతా 2వ పేజీలో

# మద్దతిస్తే చాలంటూ వేడుకోలు

### మంతనాల మంత్రాంగం

### మాజీ సర్పంచ్‌లు.. ప్రాదేశిక సభ్యులతో అభ్యర్థుల భేటీలు

### ప్రచారంలో జోరు పెంచిన పలువురు అభ్యర్థులు

### వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా ఉంటామని భరోసా




**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో ఊరూరు.. గడప గడపకూ తిరిగి ప్రచారం చేసేంత సమయం లేదు. ప్రతి గ్రామాన్ని చేరుకోవడం కూడా సాధ్యం కాదు. ఎండల తీవ్రత మరింత ప్రతికూలంగా మారింది. ఈ క్రమంలో ఓట్ల సాధనకు పలువురు అభ్యర్థులు దగ్గరి మార్గాన్ని ఎంచుకుంటున్నారు. మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులను దగ్గర చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దీనికోసం పార్టీలతో సంబంధం లేకుండా స్థానికంగా బలమున్న ప్రజాప్రతినిధులపై దృష్టి పెట్టారు. ఒకవైపు ప్రచారం నిర్వహిస్తూనే గంపగుత్తగా ఓట్లు తమ ఖాతాలో వేసుకునే వ్యూహాలకు పదును పెడుతున్నారు. కొన్ని నెలల్లో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అండగా ఉంటామనే భరోసా ఇస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కొన్ని నెలల్లోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికల్లో వ్యయం తాము భరిస్తామంటూ పలువురు లోక్‌సభ అభ్యర్థులు స్థానిక నేతలకు మాట ఇస్తున్నారు. పార్టీల్లో పలుకుబడి ఉన్న అభ్యర్థులైతే ఒకడుగు ముందుకేసి.. సీటు ఇప్పించి గెలిపించే బాధ్యత తీసుకుంటామని, ఇప్పుడు మాత్రం గట్టెక్కించాలని కోరుతున్నట్లు తెలిసింది. దీంతో మండలాలు, పెద్ద గ్రామాల్లో గట్టి పట్టున్న ఎంపీపీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు డిమాండ్ పెరిగింది. కొన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో అభ్యర్థులు వారితో నేరుగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. రెండు నెలల క్రితమే సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటికీ పట్టున్న వారిని కొన్ని చోట్ల దగ్గరికి తీస్తున్నారు. మున్సిపాలిటీలు, నగరపాలికల్లో ప్రస్తుత కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో పాటు మాజీల నివాసాలకు వెళ్లి ఎన్నికల్లో సాయం కోరుతున్నారు. ఉత్తర తెలంగాణకు 2లో

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రుణమాఫీ అమలు

### అబద్ధాలు చెప్పడంలో సీఎంకి ఆస్కార్ వస్తుంది: హరీశ్‌రావు

**మెదక్:** వంద రోజులలోపు రుణమాఫీ చేస్తామని చేయకుండా రైతులను మోసం చేసినందుకు రాష్ట్రంలో ఉన్న 60 లక్షల మంది అన్నదాతలకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి మెదక్‌లోని భారాస జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడిస్తేనే రైతులకు రుణమాఫీ జరుగుతుందన్నారు. 'నా ఎత్తు గురించి మాట్లాడడం కంటే, ముందుగా కర్షకులు పడుతున్న తిప్పల గురించి ఆలోచించాల'ని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. "కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి 21 రోజులవుతోంది. ఇంతవరకు ఒక్క లారీ వడ్లు కూడా కొనలేదు. వంద రోజుల పాలనలో రైతులు, ఆటో కార్మికుల ఆత్మహత్యలు జరిగినా, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా, ఇప్పటి వరకు ఒక్క బాధిత కుటుంబాన్నైనా సీఎం పరామర్శించారా? అబద్ధాలు మాట్లాడేందుకు సమయం కేటాయిస్తారు కానీ, రైతులను కలిసేందుకు సమయం లభించదా?



**అవి సీఎం స్థాయి మాటలా?**

ఇందిరాగాంధీ హయాంలో బీహెచ్‌ఈఎల్, ఇక్రిశాట్ పరిశ్రమలు వచ్చాయని మెదక్ సభలో రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పారు. బీహెచ్‌ఈఎల్ 1952లో ఏర్పాటైతే, ఇందిరాగాంధీ 1980లో మెదక్ ఎంపీగా గెలిచారు. ఇక్రిశాట్‌కు నాడు ప్రధాని చరణ్‌సింగ్ శంకుస్థాపన చేశారు. అబద్ధాలు చెప్పడంలో ఆస్కార్ అవార్డు - మిగతా 2వ పేజీలో

## నన్ను ఓడించేందుకు కుమ్మక్కు

### సిరిసిల్ల సభలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**సిరిసిల్ల:** కరీంనగర్‌లో తనను ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై కుట్రలు చేస్తున్నాయని, అందుకే ఇప్పటికీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ప్రకటించలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే బాధ్యతని బండి విమర్శించారు. తాము చెప్పిన మూడు కంపెనీల వద్దే నూలు కొనాలనే షరతులు పెట్టి అధిక ధరకు కొనుగోలు చేయించిందని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నూలు కొనుగోలులో జరిగిన - మిగతా 2వ పేజీలో

# నాతో పాటు సీఎం పదవికి కోమటిరెడ్డికి అర్హత ఉంది

### భాజపా చెరలో రాజ్యాంగ వ్యవస్థలు
### పార్లమెంటులో అవమానించారు
### కవిత కోసం భాజపాకు భారాస పరోక్ష మద్దతు
### భువనగిరి సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**నల్గొండ:** తెలంగాణ అవతరణను పార్లమెంటులో అవమానించిన ప్రధాని మోదీకి రాష్ట్రంలో ఓట్లడిగే హక్కు లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఏర్పాటే తప్పన్నట్లుగా మోదీ మాట్లాడారని.. దీనిపై భాజపా నాయకులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ ఏనాడూ స్పందించలేదని విమర్శించారు. రాష్ట్రానికి యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్ ప్రాజెక్టును కేంద్రంలోని భాజపా ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలను ఇవ్వలేదని.. అందుకు భాజపాకు ఓటేయాలా అని ప్రశ్నించారు. దేశంలో మోదీ దెబ్బకు ప్రజాస్వామ్యం కుప్పకూలిందన్నారు. ఎన్నికల సంఘం, సీబీఐ, ఈడీ లాంటి రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ భాజపా చెరబట్టిందని ఆరోపించారు. రాజ్యాంగ పరిరక్షణకు కేంద్రంలో ఇండియా కూటమిని గెలిపించి, రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీలో పార్టీ దెబ్బతింటుందని తెలిసినా.. తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేసిందని చెప్పారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆగస్టు 15లోపు రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో తన పాలనలో కేసీఆర్ విధ్వంసం సృష్టించారని ధ్వజమెత్తారు. ఆయన కుమార్తె కవితకు బెయిల్ కోసం భువనగిరిలో భాజపా అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు భారాస మద్దతు ఇస్తోందని రేవంత్ ఆరోపించారు. ప్రస్తుత ఎన్నికల్లో భారాసకు ఒక్క స్థానం వచ్చినా మోదీకి తాకట్టు పెడతారని మండిపడ్డారు. ఆదివారం భువనగిరిలో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలతో కలిసి సీఎం పాల్గొన్నారు. పట్టణంలోని వినాయక్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. "గత పదేళ్లుగా మోదీ, కేసీఆర్‌లు అంటకాగారు. నోట్లరద్దుతో పాటు జీఎస్టీ లాంటి అన్ని బిల్లులకు పార్లమెంటులో భాజపాకు కేసీఆర్ మద్దతిచ్చారు. కేసీఆర్ తన పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలన్నీ గత ప్రభుత్వంలో ఆయన బంధువులకే దక్కాయి. 30 లక్షల మంది నిరుద్యోగులు టీఎస్‌పీఎస్సీలో నమోదు చేసుకుంటే పరీక్షలు నిర్వహించలేక పిల్లల ఆత్మహత్యలకు కారణమయ్యారు. మేం 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలిచ్చాం. ఎవరికైనా వివరాలు కావాలంటే రండి.. ఇస్తా. ఉద్యోగాల కల్పనపై భువనగిరి గడ్డపై చర్చకు సిద్ధం.

**పేదల కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నా**

పోరాటాల పురిటిగడ్డ అయిన భువనగిరి.. కాంగ్రెస్‌కు - 2లో

# 70 ఏళ్ల అవినీతి, అక్రమాలను సరిదిద్దుతున్నాం

### 2047నాటికి వికసిత భారత్ మోదీ గ్యారంటీతో ముందుకెళుతున్నాం
### మూడు దశాబ్దాల తర్వాత దేశానికి ఓ సుస్థిరమైన ప్రభుత్వాన్ని అందించా
### తెలుగులో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్:** దేశంలో ఏడు దశాబ్దాలుగా పేరుకుపోయిన అవినీతి, అక్రమాలు, అన్యాయం, బంధుప్రీతిని సరిదిద్దే పనిని మోదీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నిబద్ధతతో చేస్తోందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ మోదీ గ్యారంటీతో ముందుకెళుతున్నామని వివరించారు. పదేళ్ల మోదీ పాలనలో ఉగ్రదాడులు పూర్తిగా తగ్గిపోయాయని, దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడిందని, ఇప్పుడు నక్సలైట్ల భరతం పడుతున్నామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తెలుగులో బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను ఆయన ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో అవినీతిపరులు జైలుకు పోతున్నారని, మోదీ ప్రభుత్వం అవినీతిపై ఉక్కుపాదం మోపిందన్నారు. ఇదే ప్రజలకు మోదీ ఇస్తున్న గ్యారంటీ అని చెప్పారు. భారత్ ప్రపంచ ఐదోఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, త్వరలో మూడో ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందన్నారు. అందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, ఉండేందుకు ఇల్లు ఇదంతా ఇది మోదీ గ్యారంటీ అని, మూడోసారి మోదీ ప్రధాని అయితే చేపట్టే కార్యక్రమాలను వివరించారు.



**అది రాహుల్‌గాంధీ అన్యాయపత్రం: కె.లక్ష్మణ్**

కాంగ్రెస్ మేనిఫెస్టోను రాహుల్‌గాంధీ అన్యాయపత్రంగా ప్రజలు అభిప్రాయపడుతున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రవేశపెట్టిన సంకల్పపత్రాన్ని ప్రజలంతా మోదీ గ్యారంటీ - మిగతా 2వ పేజీలో


## ఐపీఎల్‌లో 'బ్లాక్' మ్యాజిక్!

**హైదరాబాద్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఓవైపు పరుగుల వర్షం కురుస్తుంటే మరోవైపు మ్యాచ్ టికెట్ల విక్రయాల్లో 'బ్లాక్'మ్యాజిక్ జరుగుతోంది. ఈనెల 25న ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగే మ్యాచ్ టికెట్ల రేట్లు బ్లాక్‌లో ఆకాశాన్నంటుతున్నాయి. టికెట్ల అమ్మకాల విషయంలో పారదర్శక విధానం లేకపోవడంతో 28 వేల టికెట్లను దాదాపు ఐదింతల ధరకు ఇష్టారీతిన నిర్వాహకులు విక్రయిస్తున్నారు. టికెట్ల విక్రయాలు చేపట్టిన సంస్థ సబ్ ఏజెంట్లను నియమించుకొని రూ. 2 వేల టికెట్‌ను ఏకంగా రూ. 7,500 విక్రయిస్తోంది. గ్రౌండ్ ఫ్లోర్ టికెట్లను రూ. 25 వేలకు బ్లాక్‌లో అమ్ముతోంది. ఇదే అదనుగా హెచ్‌సీఏ క్లబ్‌లకు కాంప్లిమెంటరీగా ఇచ్చిన టికెట్లను సైతం సెక్రటరీలు ఇష్టం వచ్చిన ధరలకు అమ్మకానికి పెట్టారు.

**నిర్వాహకులు ఆడిందే ఆట..:** ఉప్పల్ స్టేడియం మొత్తం సీటింగ్ సామర్థ్యం 39,400. అందులో 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఇవ్వగా మిగిలిన - మిగతా 2వ పేజీలో

# పంట నష్టం 15,000 ఎకరాల్లో

### ప్రాథమిక అంచనా రూపొందిస్తున్న అధికారులు
### ఇప్పటివరకు 3,120 ఎకరాల్లో నష్టం జరిగిందని
### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**హైదరాబాద్:** రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగళ్లతో దాదాపు 15 వేల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్టు అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. దీంతో వ్యవసాయశాఖ అప్రమత్తమైంది. నష్టపోయిన పంటలు, రైతుల వివరాలను అధికారులు గుర్తిస్తున్నారు. ఈ విషయంపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సమీక్షించారు. ఇప్పటికే పేర్కొన్న 2,200 ఎకరాలకు ఉదనంగా శనివారం కురిసిన అకాల వర్షాలకు మరో 920 ఎకరాల్లో మొత్తం 3,120 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్టు ఆయన తెలిపారు. ఇంకా అంచనా వేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారని, ఇప్పటివరకు రంగారెడ్డి, జనగాం, నిర్మల్ జిల్లాల్లో పంట నష్టం నమోదైందన్నారు.

**పరిహారం పంపిణీ చేసేందుకు సిద్ధం:** మార్చి నెలలో కురిసిన వడగళ్ల వానలతో పంటనష్టపోయిన వారికి పరిహారం విడుదల చేసేందుకు ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆమోదానికి విజ్ఞప్తి చేసిన సంగతి విదితమే. గత నెల వడగళ్లు, అకాల వర్షాలకు 15,814 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయశాఖ నిర్ధారించిన సంగతి తెలిసిందే. 15,246 మంది రైతులకు చెందిన వివిధ రకాల పంటలు నష్టపోయాయి. వారందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎకరాకు రూ.10 వేల చొప్పున మొత్తం రూ. 15.81 కోట్లు పరిహారం అందజేయాలని నిర్ణయించింది. అప్పుడు మొత్తం పది జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయశాఖ పేర్కొంది. అత్యధికంగా కామారెడ్డి జిల్లాలో 10,328 ఎకరాల్లో నష్టం జరిగింది. ఎన్నికల సంఘాన్ని మరోసారి సంప్రదించి నిధుల విడుదలకు అనుమతులు పొందేలా విజ్ఞప్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాటితోపాటే ఇప్పుడు జరిగిన నష్టాన్ని - మిగతా 2వ పేజీలో

# హామీలిచ్చి మర్చిపోవడం కాంగ్రెస్‌కు అలవాటే..

### తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు: రఘునందన్‌రావు

**హైదరాబాద్:** ప్రజలకు హామీలు ఇచ్చి మర్చిపోవడం, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేయడం కాంగ్రెస్‌కు అలవాటేనని బీజేపీ సీనియర్ నాయకుడు, మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం ఓ హోటల్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన 'క్రాస్ టాక్ విత్ రఘునందన్‌రావు'కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం ప్రజలతో బ్యాంకు ఖాతాలు తెరిపించి పారదర్శకతను పెంచిందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఉపాధి హామీ కూలీలకు సకాలంలో నిధులు అందుతున్నాయని, ఈ ఘనత కేవలం మోదీకి మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పుడు దేశంలో కూరగాయలు అమ్మే వ్యాపారులు సైతం డిజిటల్ పేమెంట్స్ ఆప్షన్ ఎంచుకున్నారన్నారు. హామీలు ఇవ్వడం కాంగ్రెస్ వంతయితే అమలు చేయడం మా వంతు అయ్యిందని, 1980లో మెదక్‌కు రైల్ ఇస్తానని ఇందిరా గాంధీ హామీ ఇస్తే... చివరకు మోదీ హయాంలో అమలయ్యిందన్నారు. దేశంలో మోదీ పాలన చూసి ప్రజలు - మిగతా 2వ పేజీలో



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, ఏప్రిల్ 22, 2024

# పంట నష్టం 15,000 ఎకరాల్లో

(మొదటి పేజీ తరువాయి)

కూడా త్వరగా మదింపు చేసి నివేదిక సమర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పంట నష్టానికి సంబంధించిన నివేదికలు అందిన వెంటనే పరిహార నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. వానాకాలం ముందు సరఫరా చేసే పచ్చి రొట్ట విత్తనాల సేకరణకు టెండర్ల ప్రక్రియ నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని మంత్రి తెలిపారు.

# హామీలిచ్చి మర్చిపోవడం కాంగ్రెస్‌కు అలవాటే..

(మొదటి పేజీ తరువాయి)

ఓట్లు వేయాలని, ఏ సర్వేలు చూసినా మోదీ మూడోసారి ప్రధాని అవుతారని స్పష్టమవుతోందని తెలిపారు. దేశంలో పరిష్కరించాల్సినవి ఇంకొన్ని అంశాలు మిగిలిపోయాయని, అందుకే 400 సీట్లు లక్ష్యంగా ముందుకి వెళ్తున్నట్లు వివరించారు. దుబ్బాకకి ఏం చేశానో ఒక పుస్తకం తయారు చేసి.. తన నియోజకవర్గంలో 75 వేల మందికి పంపిణీ చేస్తానని రఘునందన్ చెప్పారు.

**కేసీఆర్, రేవంత్ ఓడిపోలేదా?**

దుబ్బాకలో ఓడిపోయిన రఘునందన్‌రావు మెదక్‌లో పనికి వస్తారా అంటూ హరీశ్‌రావు, రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, కామారెడ్డిలో ఓడిపోయిన కేసీఆర్ రేపటి నుంచి బస్సు యాత్ర ఎలా చేపడతారని ప్రశ్నించారు. 2018లో కొడంగల్‌లో ఓడిన రేవంత్ మల్కాజిగిరి నుంచి పోటీ చేయలేదా అని ప్రస్తావించారు. తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని, ఆ తర్వాత రాష్ట్రంలో పరిణామాలు ఏ విధంగా ఉంటాయో రేవంత్‌కి బాగా తెలుసని, అందుకే సానుభూతి కోసం కన్నీరు పెట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే కేసీఆర్‌కు-రేవంత్‌రెడ్డికీ పెద్ద తేడా ఏమీ కనపడట్లేదని ఆయన చెప్పారు.

# కాంగ్రెస్‌ను ఓడిస్తేనే రుణమాఫీ అమలు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే అది రేవంత్‌రెడ్డికే వస్తుంది. 'ఉరికించి కొడతా, బొందపెడతా.. పేగులు మెడల వేసుకుంటా... మానవ బాంబునవుతా, కనుగుడ్లతో ఆడుకుంటా' అని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. అవి అసలు సీఎం మాట్లాడే మాటలా?

**మా ఆత్మగౌరవాన్ని రేవంత్ కొనలేరు**

భారాస ఎమ్మెల్యేలను లాక్కుంటామని రేవంత్ పదేపదే చెబుతున్నారు. భారాస ఎమ్మెల్యేలను కొనవచ్చేమో కానీ, మా ఆత్మగౌరవాన్ని, భారాస కార్యకర్తలను ఆయన కొనుగోలు చేయలేరు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన రేవంత్‌రెడ్డి, నాడు మళ్లీ మల్కాజిగిరిలో పోటీచేశారు. మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గామాత ఆలయ అభివృద్ధికి గత ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయిస్తే, ఆ జీవోను రేవంత్‌రెడ్డి రద్దు చేశారు. గత పదేళ్లలో మెదక్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి జరగలేదని సీఎం పేర్కొనడం శోచనీయం. భారాస ప్రభుత్వం మెదక్ రైల్వేలైన్ నిర్మాణానికి రూ.100 కోట్లు కేటాయించింది. ఘనపూర్ కాలువల ఆధునికీకరణకు రూ.100 కోట్లు ఖర్చు చేసి చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చింది. ఇందిరాగాంధీ హయాంలో మెదక్ పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దానిని మాజీ సీఎం కేసీఆర్ నెరవేర్చారు. మూడు జిల్లాలకు వైద్యకళాశాలలను మంజూరు చేశాం" అని హరీశ్‌రావు వివరించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు అహంకారం తలకెక్కిందని, దానిని నేలమీదకు దించాలంటే మెదక్ లోక్‌సభ స్థానం నుంచి భారాస అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలవాలని అన్నారు.

# 70 ఏళ్ల అవినీతి, అక్రమాలను సరిదిద్దుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారన్నారు. యూపీఏ పాలనలో దేశం భ్రష్టుపట్టిందని, ప్రజలు మార్పు కోసం మోదీని ఎంచుకున్నారని చెప్పారు. యూపీఏ హయాంలో రూ.12 లక్షల కోట్ల కుంభకోణాలు జరిగాయని, ఇండియాకూటమి పేరుతో ఇప్పుడు మరోసారి మోసం చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ముస్లింలీగ్ మేనిఫెస్టో మాదిరిగానే ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి, కొల్లి మాధవి తదితరులు పాల్గొన్నారు

# నన్ను ఓడించేందుకు కుమ్మక్కు

(మొదటి పేజీ తరువాయి)

అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెసోళ్లకు రాముడి పేరు వింటేనే భయం పట్టుకుందన్న బండి సంజయ్.. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యం అంటున్నారని మండిపడ్డారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. మహిళలకు రూ. 2,500 ఇవ్వట్లేదని, పెన్షన్లు రూ. 4 వేలకు పెంచలేదన్నారు. బీఆర్ఎస్ గుడిని మింగితే.. కాంగ్రెస్ గుడిలో లింగాన్ని కూడా మింగే రకమని ఆరోపించారు. సిరిసిల్ల నేతన్నలకు రూ. 270 కోట్ల బకాయిలుంటే కంటితుడుపు చర్యగా రూ. 50 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.

**తడిసిన వడ్లన్నీ కొనాల్సిందే..:** వీర్నపల్లి మండల కేంద్రంలో తడిసిన వడ్లను బండి సంజయ్ పరిశీలించారు. తడిసిన వడ్లను కొనాల్సిందేనని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాల్లేవని, మద్దతు ధర కంటే తక్కువకే దళారులకు అమ్ముకొనే దుస్థితి ఏర్పడిందన్నారు. 15 రోజులుగా వడ్ల రాశులు పోసినా ఎవరూ కొనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తంగళ్లపల్లి మండలం తాడూర్‌లో ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయిన తాటి, ఈత చెట్లను ఆదివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నష్టపోయిన గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈత మొక్కల పెంపకానికి బిందు సేద్యంపై 90 శాతం సబ్సిడీ, ప్రతి గ్రామంలో ఐదెకరాల భూమి కొని ఈతవనాలు పెంచుతామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్, కాంగ్రెస్ మాటతప్పాయని విమర్శించారు. కాంగ్రెస్ హామీ మేరకు జనగామ జిల్లాకు సర్వాయి పాపన్నగౌడ్ పేరు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాణీ రుద్రమదేవి, ప్రతాప రామకృష్ణ, రెడ్డబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్‌లో 'బ్లాక్' మ్యాజిక్!

(మొదటి పేజీ తరువాయి)

టికెట్లను హైదరాబాద్ సన్‌రైజర్స్ ఎంపిక చేసిన పేటీఎం, దాని సబ్ ఏజెంట్లు విక్రయిస్తున్నాయి. ఎక్కడా ఆఫ్‌లైన్ టికెట్ కౌంటర్ సేల్స్ పెట్టకుండా టికెట్లను కేవలం కొన్ని క్షణాలపాటు ఆన్‌లైన్‌లో విక్రయించాయి. ఆ తర్వాత అంతా 'బ్లాక్'మ్యాజికే. రూ. 1,750గా నిర్ధారించిన కనీస టికెట్‌ను రూ. 3 వేలకుపైగా, రూ. 2,500 టికెట్‌ను రూ. 7,500కు బ్లాక్‌లో విక్రయిస్తున్నారు. ఇక క్లబ్ హౌస్, సౌత్ గ్రౌండ్ ఫ్లోర్ టికెట్లయితే రూ. లక్షల్లో పలుకుతున్నాయి.

**చోద్యం చూస్తున్న యంత్రాంగం..:** హైదరాబాద్‌లో జరిగిన రెండు మ్యాచ్‌లలోనూ బ్లాక్ మార్కెట్‌పై అధికార యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరించిందన్న ఆరోపణలు వినిపించాయి. ప్రభుత్వంలోని కీలక విభాగాలు, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖలకు తగినన్ని కాంప్లిమెంటరీ పాస్‌లు ఇస్తున్నందుకే యంత్రాంగం బ్లాక్ మార్కెట్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్న ఆరోపణలూ వెల్లువెత్తుతున్నాయి.

# నాతో పాటు సీఎం పదవికి కోమటిరెడ్డి అర్హత ఉంది

(మొదటి పేజీ తరువాయి)

కంచుకోట. 2009 నుంచి ఇక్కడ ఎంపీలుగా గెలుస్తున్న కోమటిరెడ్డి సోదరులు పేదలకు సాయం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ ఎలెక్షన్, సెలెక్షన్, కలెక్షన్ అంటూ హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రావాళ్లని బెదిరించి డబ్బులు వసూలు చేశారు. మరోవైపు, ఓయూ విద్యార్థుల కోరిక మేరకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేసి.. నల్గొండలో నిరాహార దీక్ష చేశారు. పార్టీ జెండాను మోసి.. అధిష్ఠానాన్ని మెప్పించి కోమటిరెడ్డి సోదరులు నాయకులుగా ఎదిగారు తప్ప.. ఎవరో ఆరోపించినట్లు నాకు మస్కా కొట్టలేదు. నాతోపాటు ముఖ్యమంత్రి పదవికి ఎవరికైనా అర్హత ఉందీ అంటే.. అది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికే. నేను సీఎం పదవిని ఏనాడూ అహంకారంతో చూడలేదు. బాధ్యతగా భావిస్తున్నాను. పేదవాడి అభివృద్ధి, సంక్షేమం కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నాను. మా ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన రోజే ప్రగతిభవన్ గడీలను బద్దలుకొట్టాం. ముళ్లకంచెను తీసేశాం. జ్యోతిబా ఫులే పేరుపెట్టి గౌరవించుకున్నాం. మూసీ ప్రక్షాళనతో పాటు బ్రాహ్మణవెల్లంల, గంధమల్ల, ఎస్ఎల్‌బీసీ, మూసీ ఉపకాల్వలను పూర్తి చేసే బాధ్యత నాది. ఎన్నికల కోడ్ ఎత్తివేయగానే గుట్టకు వచ్చి అన్ని సమస్యలు పరిష్కరిస్తా.

**కమ్యూనిస్టులతో భిన్నాభిప్రాయాలున్నా అవమానపర్చలేదు**

సీపీఎం, సీపీఐలతో అవసరాలు తీరిన తర్వాత కమ్యూనిస్టులను కేసీఆర్ పక్కనబెట్టి అవమానపర్చారు. కమ్యూనిస్టులతో భిన్నాభిప్రాయాలున్నా వారిని మేం అవమానపర్చలేదు. సీపీఐ కార్యాలయానికి ఉపముఖ్యమంత్రి భట్టి వెళ్లి.. కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. భారాస, భాజపాలను ఓడించడంలో కమ్యూనిస్టులు మాతో కలిసిరావాలి. సామాజిక న్యాయం చేయడంలో కాంగ్రెస్‌ను మించిన పార్టీ లేదు. మంత్రి కోమటిరెడ్డి చెప్పగానే ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు విప్ పదవి ఇచ్చాం. అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ ఎంపీ, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు మంత్రి, మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఎమ్మెల్సీ, రాజయ్యకు ఆర్థిక సంఘం ఛైర్మన్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు విప్ పదవులిచ్చాం. నకిరేకల్‌కు చెందిన పాల్వాయి రజనిని టీఎస్‌పీఎస్సీ సభ్యురాలిని చేశాం. మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో ఎస్సీల వర్గీకరణకు



చర్యలు తీసుకుంటున్నాం.

**భువనగిరిలో గెలిపిస్తే ట్రిపుల్ ఇంజిన్ అభివృద్ధి**

భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి పోటీపడుతోంది భారాస, భాజపా అభ్యర్థులతో కాదు.. నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థితోనే. ఈ ఇద్దరిలో ఎవరికి ఎక్కువ మెజార్టీ వస్తుందన్నదే ప్రధాన అంశం. భువనగిరిలో డబుల్ ఇంజిన్ లాంటి కోమటిరెడ్డి సోదరులున్నారు. మూడు లక్షల మెజార్టీతో కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే.. ట్రిపుల్ ఇంజిన్‌తో అభివృద్ధి చేస్తారు" అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

**ప్రభుత్వాన్ని కూలుస్తామంటే తెలంగాణ భవన్‌ను లేపేస్తాం: కోమటిరెడ్డి**

ఈ ఎన్నికల్లో భారాసకు ఓటేస్తే భాజపాకు ఓటేసినట్లేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. "ప్రభుత్వాన్ని కూలుస్తామని భారాస నేతలు మరోసారి అంటే హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌ను లేపేస్తాం. రేవంత్‌రెడ్డికి కోమటిరెడ్డి సోదరులు మస్కా కొడుతున్నారని జగదీశ్‌రెడ్డి అంటున్నారు. మాకు రేవంత్ తమ్ముడు లాంటివారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరో 20 ఏళ్లు ఉంటుంది. గంధమల్ల, బస్వాపూర్ ప్రాజెక్టులకు రూ.400 కోట్ల నిధులిస్తే.. పనులు పూర్తవుతాయి" అని పేర్కొన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్, మల్‌రెడ్డి రంగారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మమ్మల్ని ఎందుకు ఓడించాలి?**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలగొట్టాలని కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ను ఓడించాలని కేసీఆర్ అంటున్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే గ్యారంటీలను అమలు చేస్తున్నందుకు ఓడించాలా? బీసీల జనాభా ప్రకారం నిధులు, విధులు ఇవ్వాలని మా మంత్రివర్గం నిర్ణయించినందుకు కాంగ్రెస్‌ను ఓడించాలా? కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల ఉద్యోగాలను ఊడగొట్టి పేద పిల్లలకు ఉద్యోగాలిచ్చినందుకు మా ప్రభుత్వాన్ని పడగొడతారా? దీనికి కేసీఆర్ సమాధానం చెప్పాలి.

**ఫ్లోరైడ్ పాపం కేసీఆర్‌దే: సీఎం రేవంత్**

2005లో ప్రారంభించిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును కేసీఆర్ పట్టించుకోలేదు. 33 కి.మీ. సొరంగంలో 10 కి.మీ.లు తవ్వాల్సి ఉండగా.. పదేళ్లలో పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 3.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు తాగునీటి సమస్య తీరేది. కృష్ణా జలాలతో జిల్లా ప్రజలకు ఫ్లోరైడ్ నుంచి విముక్తి లభించేది. ఈ సమస్య పరిష్కారం కాకపోవడానికి కేసీఆరే కారణం.

**నేడు 3 నియోజకవర్గాల్లో రేవంత్ పర్యటన**

**ఈనాడు:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమ వారం మూడు లోక్‌సభ నియోజకవర్గాలు- ఆదిలాబాద్, నిజామాబాద్, మల్కాజిగిరిలలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు ఆయన ఆదిలాబాద్, మధ్యాహ్నం ఒంటి గంటకు నిజామాబాద్, సాయంత్రం 4.15 గంటలకు మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గాల్లో నిర్వహించే బహిరంగ సభల్లో పాల్గొంటారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

# క్రికెట్ టీంలాగా ముందుకెళ్తున్నాం



**రాష్ట్రానికి మేలు చేసేందుకు కలసి పనిచేస్తున్నాం**

**నల్లగొండ ప్రచార సభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హుజూర్‌నగర్:** రాష్ట్రాభివృద్ధి కోసం మంత్రివర్గం టీం వర్క్‌తో పనిచేస్తోందని.. ప్రజలకు మేలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులమంతా ఒక క్రికెట్ టీంలాగా ముందుకెళ్తున్నామని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి సూర్యా పేట జిల్లా హుజూర్ నగర్‌లోని రాజీవ్ ప్రాంగణంలో నల్లగొండ లోక్‌సభ ఎన్నికల ప్రచార సభలో ఉత్తమ్ ప్రసంగించారు. తామంతా కలసి కష్టపడి పనిచేస్తున్నా బీఆర్ఎస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కృష్ణా నదీ జలాల విషయంలో తామేమీ చేయలేదని బీఆర్ఎస్ నేతలు రోజుకోరకంగా మాట్లాడుతున్నారని, అలా మాట్లాడే వారికి సిగ్గుండాలని ఆయన మండిపడ్డారు.

**సాగర్ చెక్కుచెదరలేదు.. కాళేశ్వరం కుప్పకూలింది**

సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ ప్రజల జీవితాలను తాకట్టు పెట్టి రూ. లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కుప్పకూలిపోయిందని ఉత్తమ్ ఆరోపించారు. 60 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు చెక్కు చెదరలేదని.. కానీ కేసీఆర్ నాలుగేళ్ల క్రితం కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిందని ఎద్దేవా చేశారు. సాగు, తాగునీరు, విద్యుత్ విషయంలో రాష్ట్రాన్ని చాలా సమర్థంగా ముందుకు తీసుకెళ్తామని.. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అడ్రస్ ఉండదని ఉత్తమ్ జోస్యం చెప్పారు.

**ప్రమాదంలో ప్రజాస్వామ్యం..**

ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు చాలా కీలకమని ఉత్తమ్ పేర్కొన్నారు. పార్లమెంటులో అధికార పక్షం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యానికి కీలకమైన నాలుగు స్తంభాలు ప్రమాదంలో పడుతున్నాయని ఆయన చెప్పారు. ఈ పరిస్థితుల్లో కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని.. ఇండియా కూటమి ఆధిక్యం సాధిస్తుందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని.. రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకెళ్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్దతిస్తే చాలంటూ వేడుకోలు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఓ అభ్యర్థి రెండు రోజుల క్రితం రెండు మూడు శాసనసభ నియోజకవర్గాలకు ఒకటి చొప్పున సమావేశాలు పెట్టి మద్దతు కూడగట్టారు. ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా ప్రతినిధులను పిలిపించి మాట్లాడారు. కొందరిని హైదరాబాద్‌లోని తన ఇంటికి కూడా పిలిపించుకున్నారు. వారు ఆ అభ్యర్థి ముందు భారీ డిమాండ్లనే ఉంచినట్లు తెలిసింది. మరోసారి కలిసినప్పుడు చర్చిద్దామని, మీ కష్టం ఎక్కడికీ పోదంటూ వారికి గట్టి భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ఉత్తర తెలంగాణలోనే మరో అభ్యర్థి ప్రతి రోజు ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులను నివాసానికి పిలిపించుకుని భేటీ నిర్వహిస్తున్నారు. సొంతపార్టీ ప్రజాప్రతినిధులతో మంతనాలు పూర్తయ్యాక వారి ఫోన్ల నుంచి ఇతర పార్టీలకు చెందిన స్థానిక నేతలతో మాట్లాడించి మద్దతు కూడగడుతున్నట్లు తెలిసింది. వీలైతే తమ పార్టీలో చేరాలని లేదంటే బయటి నుంచి గుట్టుగా ఓట్లు పడేలా చూస్తే చాలని కోరి.. తగిన హామీలు ఇస్తున్నట్లు సమాచారం. ఎప్పుడూ 'లోకల్' నాయకులను పట్టించుకోని ఆయన ఇప్పుడు పిలిచి పెద్దపీట వేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. దక్షిణ తెలంగాణలోని ఓ జిల్లాలో ఇప్పటికే తన పార్టీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పార్టీ మారినప్పటికీ.. ఆ అభ్యర్థి మాత్రం కొందరితో వ్యక్తిగతంగా భేటీ అవుతూ.. సాయం కోరుతున్నారు. ఈ ఒక్కసారి సాయం చేస్తే రాజకీయ జీవితం నిలబడుతుందంటూ తన కష్టం చెప్పుకొంటున్నట్లు తెలిసింది. తనను కలిసినట్లు ఎక్కడా బయటపడకుండా చూసుకోవాలని, మీ తరఫున ఉండే ఓటు బ్యాంకును తనకు మళ్లించాలని కోరినట్లు చర్చ జరుగుతోంది.

# 24న 'ఇంటర్', 25న 'జేఈఈ'.. మే మొదటివారంలో టెన్త్ ఫలితాలు

(మొదటి పేజీ తరువాయి)

సాంకేతికపరమైన పరిశీలన ఆలస్యం కావడంతో 23న ప్రకటించాలని భావించారు. ఆ రోజు మంగళవారం కావడంతో ఓ అధికారి సెంటిమెంట్ కుదరదని చెప్పా రు. దీంతో ఫలితాల వెల్లడి 24కు వాయిదా పడింది. ఇంటర్ పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకూ జరిగాయి. మార్చి 16 నుంచే మూల్యాంకనం చేపట్టారు.



# కరువు నేలపై జలధార!

**కామారెడ్డి/మద్నూర్:** ఆ చుట్టుపక్కల ఎలాంటి నీటి వనరులు లేవు. భూగర్భజలాలు కూడా అంతంత మాత్రమే. వర్షాధారంగానే పంటలు సాగు చేస్తుంటారు. కానీ అక్కడున్న ఓ కోనేరు మాత్రం అన్ని కాలాల్లోనూ నీటితో నిండుగా ఉంటుంది. కరువు కాటకాలు వచ్చిన ప్పుడు కూడా ఎండిపోకపోవడం దీని ప్రత్యేకత. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం కొడిచిర గ్రామ శివారులో ఆలయాల వద్ద ఈ కోనేరు ఉంది. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో అంతటా భూగర్భ జల మట్టాలు పడిపోయి నీటి సమస్య తలెత్తుతున్నా.. ఇక్కడ కోనేరు నీటి ఊటలతో భక్తుల దాహార్తి తీరుస్తోంది.

**మూడు రాష్ట్రాల భక్తులతో..:** కొడిచిర గ్రామం తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుకు సమీపంలో ఉంటుంది. గ్రామ శివారులోని గుట్టల మధ్య చెన్నమ్మకోరి, వీరభద్రస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలు, శివాలయం ఉన్నాయి. వీటికి సమీపంలో వందేళ్ల క్రితం తవ్వించిన కోనేరు ఉంది. సుమారు 30 అడుగుల లోతున్న ఈ కోనేరులో ఎప్పుడూ నీటి ఊట ఉంటుందని గ్రామస్తులు చెప్తున్నారు. ఈ ఆలయాలను దర్శించుకునేందుకు మూడు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. ఏటా శ్రావణ మాసంలో నెల రోజుల పాటు ఇక్కడ అన్నదానం చేస్తారు. దానికి, భక్తులు తాగ డానికి కోనేరులోని నీటినే వినియోగిస్తారు. గ్రామంలో తాగునీరు లభించని సమయాల్లో ఈ కోనేరు నుంచే నీటిని తీసుకెళ్తామని గ్రామస్తులు చెప్తున్నారు.

# నిరుపేదల స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత కేసీఆర్

**ఎమ్మెల్యే గాంధీకి అపురూప ఘన స్వాగతం పలికిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసితులు**



శేరిలింగంపల్లి : ఏప్రిల్ 21(వాయిస్ టుడే) గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల గుల్ మోహర్ కాలనీ లోగల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో లబ్ధిదారుల విజ్ఞప్తి మెరకు పర్యటించి ఆదివారం ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ మా ఇంట్లో నిజమైన పండుగ రోజని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని, మా లాంటి పేదలకు దైవం తో సమానమని, ఇల్లు లేని మా లాంటి నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చి స్వంత ఇంటి కల నెరవేర్చిన గొప్ప మనసున్న నేత కేసీఆర్ అని ఆయనకి మేము జీవితాంతం ఋణపడి ఉంటామని, స్వంత ఇంటి కల నెరవేర్చిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని, ఎమ్మెల్యే గాంధీ ని ఎప్పటికి మర్చిపోలేమని జీవితాంతం గుండెలో దాచుకుంటామని ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గాంధీని ఘనంగా సన్మానించుకున్నారు. అనంతరం ఈ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేసిన గొప్ప నాయకుడు, మనసున్న మహారాజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఒక్క పైసా ఖర్చు లేకుండా పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని, దేశంలో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను కట్టించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని, ఆ ఘనత మన ప్రియతమ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని, ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మీరు అందరూ చాలా సంతోషంగా ఉండేలా జీవించాలని, పిల్లలను మంచి చదువులు చవించి ప్రయోజకులుగా తీర్చిద్దిదాలని, మనం నివసిస్తున్న చుట్టూ పరిసర ప్రాంతాల్లో పచ్చదనం పరిఢవిల్లాలని ,అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గుల్ మోహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాసీం, లియకత్ తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యం: వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి :ఏప్రిల్ 21(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డికి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో అశేష జనవాహిని పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ అదినాయకత్వాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచే విధంగా చేవెళ్ల పార్లమెంట్ లో భారీ మెజారిటీ తో రంజిత్ రెడ్డి ని గెలిపించుకోవాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ పాపిరెడ్డి నగర్ హనుమాన్ ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొని కూకట్పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీ కమాన్ నుండి మొదలైన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

కూకట్పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కాలనీ నందు మొదలయి,వివేకానంద నగర్ డివిజన్,అల్విన్ కాలనీ డివిజన్,హైదర్ నగర్ డివిజన్,మియపూర్ డివిజన్ మీదుగా చందనగర్ డివిజన్ వరకు సాగిన బైక్ ర్యాలీ లో కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి మద్దతు గా నిలిచి చేవెళ్ల లో రంజిత్ రెడ్డి గెలుపు ని ఎవరు ఆపలేరని,శేరిలింగంపల్లి నుండి భారీ మెజారిటీ అందించే దిశగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి ఉంటుందని చాటారు. దేశానికి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఇపుడున్న పరిస్థితుల్లో చాలా అవసరం అని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే దేశంలోని పేద,అట్టడుగు వర్గాల ఉన్నతి కోసం కృషి జరుగుతుందని తెలిపారు నాయకులు.రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరిచే విధంగా చేవెళ్ల పార్లమెంట్ లో భారీ మెజారిటీ తో రంజిత్ రెడ్డి ని గెలిపించుకోవాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు.

## కేపీహెచ్‌బిలో నూతనంగా డెంటల్ కేర్ హాస్పిటల్ ప్రారంభం



కేపీహెచ్ బి: ఏప్రిల్ 21(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గం లోని కేపీహెచ్ బి లో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ కేర్ హాస్పిటల్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,కార్పొరేటర్ మందాడి శ్రీనివాస్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అత్యాధునిక హంగులతో, అన్ని రకాల మౌలిక వసతులతో ఆసుపత్రి నిర్మించడం గొప్ప విషయం అని , ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని , వైద్యం కోసం వచ్చే పేద ,మధ్యతరగతి ప్రజలకు కూడా సరసమైన ధరలకు, నాణ్యమైన ,మెరుగైన వైద్య సదుపాయాలు అందించినప్పుడు సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. భవిష్యత్తులో మరిన్ని ఆసుపత్రి శాఖలు విస్తరించేలా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరైన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి : ఏప్రిల్ 21(వాయిస్ టుడే) మార్వెల్ అరబిందో కోహినూర్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ ప్రాంతంలో జన సైనికుడు దేవి వరప్రసాద్ నాయుడు, విజయ దంపతుల ఆహ్వాన మేరకు నూతన గృహ ప్రవేశ వేడుకకు ఆదివారం ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడబాల షణ్ముఖ ,లక్ష్మీ దంపతులు, ఎర్ర రఘు, సత్య దంపతులు, కొల్లా శంకర్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తిపై చట్ట ప్రరంగా పోరాటం

**ఉమ్మడి బస్తీల స్మశాన వాటిక అధ్యక్షుడు వేముల యాదయ్య**



జూబ్లీహిల్స్ 21 ఏప్రిల్ (వాయిస్ టుడే) రాహేమత్ నగర్ డివిజన్ ఎస్ పి ఆర్ హిల్స్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విజయ్ ఆర్ మీద ఉన్న గౌరవంతో తాము స్మశాన వాటికను అభివృద్ధి పరచామని అది గిద్దని ఓర్చు అడ్డవయ్య తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అతనిపై బరువుతావానష్టం వేస్తానని వేముల యాదయ్య ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ పాండు చిన్నయ్య వెంకటేష్ శేఖర్ ఎల్లయ్య ఇతరులు పాల్గొన్నారు.

## లాలాపేటలో ఇంటింటికి బిజెపి బొట్టు



సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెడుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కిషన్ రెడ్డిని గెలిపించాలని మాజీ మేయర్, బిజెపి రాష్ట్ర నాయకురాలు బండ కార్తీక్ రెడ్డి ప్రజలను కోరారు. సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ లాలాపేటలో ఆదివారం బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు అనిత, డివిజన్ మహిళా అధ్యక్షురాలు సత్యవతి తార్నాక డివిజన్ మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కూకట్ పల్లి : ఏప్రిల్ 21(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం చెందిన పలువురు నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు దేశాల్, ఎం. భీమ్ రావు సీఎం సమక్షంలో ఆదివారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నేతలు కొంతకాలంగా స్తబ్ధతగా ఉండగా ప్రస్తుతం ఎమ్మెల్సీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు పట్నం మహేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందులో భాగంగా గొట్టిముక్కల జస్వంత్ రావు, మొలుగు భీమ్ రావు, తులసి వర్ధన్ రావు, రామాంజన్ రెడ్డి, కొమ్ము బాబు, జాన్ తదితరులకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని, కూకట్ పల్లి కి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు వారిని అభినందించారు. అనంతరం దేశాలు మాట్లాడుతూ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ, కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పేరుపేరునా వారికి ధన్యవాదాలు తెలిపారు.

## సోమాజిగూడ టిఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెబుతున్న నరేందర్ యాదవ్ నాయకుడు



జూబ్లీహిల్స్ 21 ఏప్రిల్ (వాయిస్ టుడే) సోమాజిగూడ డివిజన్ రోజురోజుకు ఖాళీ అవుతున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సోమాజిగూడకు చెందిన నరేందర్ యాదవ్ పార్టీ మీద నమ్మకం లేక స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో మనస్థాపానికి టిఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ తీవ్ర విమర్శలు కూడా చేశారు. నిరంతరం ప్రజలలో ఉండే కార్యకర్తలను పట్టించుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ పార్టీ మారుతున్నట్టు నరేందర్ యాదవ్ తెలిపారు.

## ప్రజాసేవ చేయడానికి కంటోన్మెంట్ ప్రజలు నన్ను ఆశీర్వదించండి

**బిజెపి అభ్యర్థి వంశ తిలక్**



కంటోన్మెంట్, ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) క్రమశిక్షణతో మంచి ప్రవర్తనతో రాజకీయాల్లో విలువలు పాటిస్తూ ఉన్నతమైన పదవులు అలంకరించిన తన తల్లి టిఎన్ సదాలక్ష్మి తండ్రి నారాయణ పూర్తిగా ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేసేందుకు సన్నద్ధం అయ్యానని కంటోన్మెంట్ ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కంటోన్మెంట్ అసెంబ్లీ బిజెపి పార్టీ అభ్యర్థి వంశా తిలక్ అన్నారు. బొల్లారంలోని వంశ తిలక్ తల్లిదండ్రుల సమాధుల వద్ద పూజలు చేసి దీవెనలు తీసు కున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో వంశ తిలక్ మాట్లాడుతూ .. రాజకీయ నేపథ్యమున్న కుటుంబంలో పుట్టానని తన తల్లిదండ్రులకు మంచి పేరు ఉన్నదనీ డిప్యూటీ స్పీకర్ గా, వివిధ సంక్షేమ శాఖలతో మంత్రిగా సదా లక్ష్మీ పని చేశారని ఆమెకి తెలంగాణ రాజకీయాల్లో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. తన తల్లిని ఆశీర్వదించినట్టే కంటోన్మెంట్ ప్రజలు తనకు దీవించి నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని ఆయన అన్నారు. వైద్యుడు అయినా నేను రాజకీయాల్లో వస్తే తల్లిదండ్రులు బొల్లారంలోనే పుట్టి బొల్లారంలోని అంతమించారని స్వతహా బొల్లారం నియోజకవర్గంలో తమ కుటుంబానికి ఎనలేని అనుబంధం ఉందని ఆయన అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజా సమస్యలు వారి ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసు సని దశలవారీగా పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు..అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తల్లిదండ్రుల సమాధుల వద్ద క్యాండిల్స్ వెలిగించి ఆమె జ్ఞాపకాలను స్మరించుకున్నారు . కళాకారులు పాటల రూపంలో ఆమె జ్ఞాపకాలను వివారించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కంటోన్మెంట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి రావాలని సతీష్ నివాసానికి మైనంపల్లి, శ్రీ గణేష్



కంటోన్మెంట్, ఏప్రిల్ 21 ( వాయిస్ టుడే ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడం కోసంకాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేష్ తో పాటు నాయకులందరు కృషి చేయాలని మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కంటోన్మెంట్ వాసవి నగర్ కు చేసిన సాజిక వేత్త తేలుకుంట సతీష్ నివాసానికి కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్ తో కలిసి ఆదివారం ఆయన వచ్చి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని సతీష్ ను ఆయన ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసేవారిని గుర్తించి వాళ్లకు తగిన ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.గతంలో పార్టీని విడిచి వెళ్లిన వారు తిరిగి పార్టీలో చేరాలని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన శ్రీగణేష్, సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంపన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.దర్జీ సంఘం ,మేరు సంఘం,రజక సంఘం నాయకులు, వాసవి కాలనీ చెందినవారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలుగు కుంట సతీష్ మాట్లాడుతూ మైనంపల్లి తన నివాసానికి వచ్చి పార్టీలో చేరమని ఆహ్వానించడానికి వచ్చారని తాను రెండు మూడు రోజుల్లో పార్టీలో చేరుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంపన ప్రతాప్, గౌరీ శంకర్ నంది కంటి రవి, బాబురావు, ఆనంద్ బాబు, బల్వంత్ రెడ్డి, తదితర నాయకులు,కార్యకర్తలు ,స్థానికులు పాల్గొన్నారు.

## నా గురించి మాట్లాడే అర్హత బి ఆర్ ఎస్ పార్టీకి లేదు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సికింద్రాబాద్, ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): కొందరు ప్రశ్నించినంత మాత్రాన ఆ పార్టీలకు జవాబు చెప్పే అవసరం లేదని ప్రజలకు మీడియా కే చెప్తా అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశ ప్రధాని రాష్ట్రానికి వస్తే రాలేని వారు నా గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ వారసిగూడా లో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి సీతాఫల్మండి మీదుగా జీప్ ప్రచార యాత్రను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సికింద్రాబాద్ ను అన్ని విధాలుగా డెవలప్మెంట్ కోసం బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నో ఉత్తరాలు రాసిన స్పందించలేదన్నారు. అది ఒక నియంతృత్వ మూరు?ల ప్రభుత్వమని విమర్శించారు. సికింద్రాబాద్ తో పాటు తెలంగాణలో అత్యధిక స్థానాలు బిజెపి గెలిచి దేశవ్యాప్తంగా 400 పైగా సీట్లు కైవసం చేసుకొని మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి శారదా మల్లేష్, కృష్ణమూర్తి, హరి, సారంగపాణి, కందాడి నాగేశ్వర్ రెడ్డి, సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, రాంవర్మ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 22 ఏప్రిల్ 2024

# కస్టమర్లకు చుక్కలు చూపిస్తున్న ఓలా సర్వీస్ సెంటర్లు

సికింద్రాబాద్ ఏప్రిల్ 21 2 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎంతో దూరదృష్టితో, అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో, ఓలా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను రెండు సంవత్సరాల క్రితం భారతీయ మార్కెట్లోకి ఆన్లైన్లో ప్రవేశపెట్టి అమ్మకాల్లో గొప్ప ఘనత, పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న ఓలా కంపెనీ. సిఇఒ భవిష్ అగర్వాల్.



వాహనాల సర్వీస్(మరమ్మత్తు), వాహనాల విడిభాగాలు విషయంలో మాత్రం అంత గా దృష్టి సారిన్చినట్టు గా లేరు, సర్వీస్ విషయంలో మాత్రం ఓలా ద్విచక్ర వాహన వినియోగదారులకు సర్వీస్ సెంటర్లలో చుక్కలు కనబడుతున్నాయి అంటున్నారు. సర్వీస్ విభాగంలో ఉండే మేనేజర్లు, పనిలో నైపుణ్యత లేని మెకానిక్ లతో పని కొనసాగిస్తూ ఏదైనా సర్వీస్ విషయంలో ఒకసారి వచ్చిన వెహికల్ని పూర్తిగా చెక్ చేయకుండా ఏదో పని కానిచ్చేసినట్టుగా చేసి పంపిస్తున్నారు పని లో నాణ్యత లోపం వల్ల తిరిగి అదే వెహికల్ మళ్ళీ రెండో రోజు మూడో రోజు మళ్ళీ సర్వీస్కు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, వినియోగదారుడు మళ్లీ తీసుకెళ్తే రేపు తీసుకురండి లేదా వెహికల్ పెట్టి వెళ్ళండి రెండు రోజుల తర్వాత రండి అనే సమాధానాలు ఎదురవుతున్న సంఘటనలు అనేకం, ఇదేంటని సర్వీస్ సెంటర్ లో ఉన్న మేనేజర్ల ను విచారించగా వాళ్లు మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తారు లేదా మాకు వెహికల్స్ ఎక్కువగా ఉన్నాయి మేము చేయలేము తర్వాత రండి అని కస్టమర్లతో మాట్లాడవలసిన పద్ధతి, వ్యవహార శైలి, రీతి కూడా లేని సర్వీస్ మేనేజర్లు కొన్ని సర్వీస్ సెంటర్లలో వినియోగదరులకు ఎదురవుతున్నారు.

అంతేకాకుండా గ్యారెంటీ, వారంటీ ఉన్నా కూడా లేదని చెప్పి బుకాయించి డబ్బులు వసూలు చేస్తున్నారని, కొంతమంది వినియోగదారులు తెలియపరుస్తున్నారు. వినియోగదారులందరికీ గ్యారంటీ వారంటి విషయం తెలీదు తెలిసిన కూడా ఏమి చేయలేని పరిస్థితిలో డబ్బు చెల్లించాల్సి వస్తుందంటున్నారు.

ముందుగా కంపెనీ షరతులు ప్రకారం వాహనం కు మూడు సంవత్సరాలు లేదా 30 వేల కిలోమీటర్లు, అని శరతులతో కూడిన గ్యారెంటీ ఇచ్చారు మరియు డోర్ స్టెప్ రిపేర్, సర్వీస్, అలాగే వాహనంపై వెళ్తున్నప్పుడు మార్గమధ్యలో వాహనం అనుకోకుండా చెడిపోయిన ఆగిపోయిన అదే ప్రదేశం నుండి వాళ్ళ సర్వీస్ సెంటర్ వరకి ఫ్రీగా తీసుకెళ్లే బాధ్యత మాదే అంటూ ప్రకటనలు జారీ చేసి మరి వాహనాల వినియోగాన్ని పెంచుకున్నారు, కంపెనీ ఉత్పత్తి చేసిన మొదటి బ్యాచ్ వాహనాలకు కొన్న వారికి మాత్రమే ఒకటి రెండుసార్లు ఫ్రీగా తీసుకెళ్లారు తర్వాత వారికి కూడా చుక్కలు చూపిస్తున్నారంటున్నారు వినియోగదారులు, వెహికల్ రోడ్డుపై చెడిపోతే ఆన్లైన్లో ఓలా యాప్ లో మెసేజ్ చేయాలి అప్ లో మెసేజ్ ద్వారా సంప్రదించాలి అందులో సర్వీస్ సెంటర్ యొక్క స్లాట్ బుకింగ్ డేట్ చూపిస్తుంది అంటే ఆ డేట్ లో వెహికల్ నీ వినియోగదారుడు తీసుకెళ్లాలని అర్థం తర్వాత కొన్ని ఆప్షనల్లో (డిఫాల్ట్ మెసేజ్) దగ్గర్లో ఉన్న మా యొక్క సర్వీస్ సెంటర్ రిప్రెసెంటేటివ్ మిమ్మల్ని సంప్రదిస్తారు అని మెసేజ్ వస్తుంది, లేదా తర్వాత వారి అభ్యర్థి సంప్రదించి ఓలా కేర్ లేదా కేర్ ప్లస్ స్కీమ్ డబ్బులు చెల్లించి స్కీం తీసుకున్న వారికి మాత్రమే టోయింగ్ ఫ్రీ వెహికల్ ఇప్పుడు పంపిస్తాము, లేదంటే మీరు వెహికల్ టోయింగ్ చార్జెస్ చెల్లించాల్సి ఉంటుందని, లేదా మీ వెహికల్ సర్వీస్ సెంటర్ వరకు తీసుకురావాల్సిన బాధ్యత మీదే అంటూ ఓల రిప్రెసెంటేటివ్స్ తెలియపరుస్తున్నారంటున్నారు, ఏదో వ్యయ ప్రయాసల కోర్చి, ఇబ్బంది పడి వెహికల్ సర్వీస్ సెంటర్ వరకు తీసుకెళ్తే వెహికల్ ను అక్కడ వుంచుకొని రిపేర్ చేసిన తర్వాత ఫోన్ చేస్తామని చచెప్తారు రిపేర్ అయిన తర్వాత వెహికల్ ని తీసుకొని వెళ్ళిపోతే మళ్లీ రెండు రోజులకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

మేజర్ పనులు అయితే పర్వాలేదు కానీ చిన్న చిన్న పనులకు నిమిత్తం వెహికల్ వాళ్ళ దగ్గర వదిలేసి వినియోగదారులు తిరిగి వెళ్ళి సమయంలో ఆటోలో బస్సులో అవస్థలు పడుతూ వెళ్ళవలసిన పరిస్థితి చిన్న పని నిమిత్తం 15 నిమిషాలు 20 నిమిషాల పనికైనా వారంటీ వర్తించకపోతే డబ్బులు చెల్లిస్తాం అన్నా కూడా మేము ఇవాళ చేయము నాకు స్లాట్లు ఖాళీగా లేవు అని తిప్పి పంపుతున్న సర్వీస్ మేనేజర్లు. వినియోగదారుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న ఉద్యోగులు. ఈలాంటి విషయాలపై కంపెనీ యాజమాన్యం బాధ్యతగల ఉద్యోగులు వినియోగదారుల ఇబ్బందుల విషయాలపై దృష్టి సాధించవలసిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు వినియోగదారులు.

### సర్వీస్ సెంటర్లో కొంతమంది వినియోగదాలు వారి యొక్క బాధను వివరించిన సంఘటనలు

వాహనం నెంబర్ టిఎస్ టెన్ ఎఫ్ సి 5158 వాహనం రిపేరు నిమిత్తమై నాగోల్ లోని సర్వీస్ సెంటర్ వెళ్తే మెకానిక్లు పరీక్షించి బిల్ ఎస్టిమేషన్ వేశారు 3640/- అన్నారు, అదేమిటనీ వివరణ అడగగా వెహికల్ 16000 కి.మీ తిరిగిది వారంటీ వర్తించదన్నారు, ఈ విషయంపై గట్టిగా మాట్లాడితేనే 1364 బిల్లు రూపాయలు వ్యక్తిగత మొబైల్ నెంబర్ పై గూగుల్ పే చేయించుకున్నారు, కానీ ఇన్వాయిస్ క్లోజ్ చేసి తరువాత అన్ని ఐటమ్స్ వారంటీ క్రింద కవర్ అయినట్లు ఇన్వాయిస్ వుంది బిల్లు 721 రూపాయల కి ఇన్వాయిస్ చేశారు. వెహికల్ తీసుకోని ఇంటికి వెళ్ళిన తర్వాత వెహికల్ నుండి బోల్టు ఊడిపోయిన శబ్దాలు బోల్ట్ కింద పడిపోయాయనీ ఇదేమిటని ఫోన్ చేస్తే వెహికల్ తీసుకొని రేపు రండి అన్నారు మళ్ళీ మర్నాడు వెహికల్ తీసుకొని వెళ్తే సర్వీస్ రిపేర్ చేసే వాళ్ళు వేరే వాళ్ళు ఉన్నారు సర్వీస్ మేనేజర్ దగ్గరికి వెళ్తే మాకు ఫుల్ గా వెహికల్స్ ఉన్నాయి మేము ఇవాళ చేయలేము రెండు మూడు రోజుల తర్వాత తీసుకురండి అని అన్నారు అతనికి కథంతా పూర్తిగా వివరించిన తరువాత మాకు సంబంధం లేదని వాగ్వాదానికి దిగుతూ గదమాయిన్చినట్లుగా సర్వీస్ మేనేజర్ నరేందర్ ప్రవర్తించారని వినియోగదారులు తెలుపుకొచ్చారు.

మరొక వినియోగదారుని వెహికల్ నెంబర్ టీఎస్ 10 ఎఫ్ బి 3698 వెహికల్ కి బ్రేక్ నుండి సౌండ్ వస్తుంది అని బేగంపేట్ లోని షోరూం తీసుకెళ్తే వాళ్లు అక్కడ మా దగ్గర బ్రిక్స్ లైన్లు స్టాక్ లేవు నాగోల్ తీసుకెళ్లాలని నాగోల్ సెంటర్ కి పంపించారన్నారు లైనర్స్ ప్రాబ్లం అని షోరూమ్ కు తీసుకొస్తే వెహికల్ బ్రేక్ లైన్స్ మార్చి ఇచ్చారు ఇంటికి వెళ్ళిన తర్వాత బ్రేక్స్ రావడం లేదని మళ్లీ వారిని సంప్రదిస్తే మళ్ళీ షోరూం తీసుకురండి అని తెలిపారన్నారు. తిరిగి మర్నాడు షోరూం కొస్తే బ్రేక్ వ్యాక్యమ్ పైప్ వెనకాల టైర్ కి తగిలి పైగిలి పోయి ఆయిల్ లీకేజ్ అవుతుంది కాబట్టి పైప్ మార్చి ఇచ్చారన్నారు ఇలా ఒక పనిపై రెండు మూడు సార్లు తిరగావాల్సి వస్తుంది ఇబ్బంది పడుతున్నామని వినియోగదారులు పేర్కొన్నారు.

మరియొక వినియోగదారు కిరణ్ సాయి అనే వ్యక్తి ఇతనైతే వెహికల్ అనేకమార్లు రిపేర్లు తీసుకొచ్చి ఇబ్బంది పడుతున్నాను రిపేర్లు సరిగా చేయట్లేదని వాపోతున్నారు. ఇలాంటి సంఘటనలు ఒక సర్వీస్ సెంటర్ లో ఇలా జరుగితే ఇండియా మొత్తంలో ఉన్న వాటి లో పరిస్థితి ఏంటో సంస్థ యాజమాన్యం అర్థం చేసుకొని ఇలాంటి సంఘతనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కంపెనీ ఇమేజ్ దెబ్బ తినకుండా చూసుకోవాల్సిన బాధ్యత భవిష్ అగర్వాల్‌కి ఎంతైనా ఉందనీ వినియోగదారులు అంటున్నారు.

## ఎంపీగా ఓట్లడిగే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదు

### తేల్ల శ్రవణ్ కుమార్



సికింద్రాబాద్, ఏప్రిల్ 21(వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి, కేంద్రమంత్రిగా సైతం పనిచేస్తున్న కిషన్ రెడ్డికి ఇప్పుడు ఎంపీగా ఓట్లడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ రాష్ట్ర అధ్యక్షుడు తేల్ల శ్రవణ్కుమార్ అన్నారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ నియోజకవర్గాన్ని ఆయన ఏ విధంగానూ అభివృద్ధి చేయలేకపోయారని ఆరోపించారు. ఐదేళ్లలో నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలని సవాల్ చేశారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోలేదని మండిపడ్డారు. మెడికల్ కళాశాలలు, నవోదయ పాఠశాలలు, సైనిక్ స్కూల్స్ వంటి కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా కిషన్ రెడ్డి ఏం చేశారని ప్రశ్నించారు. మతాల పేరుతో రాజకీయం చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు ఈ ఓట్ల రాజకీయాలను గమనిస్తున్నారని, కిషన్ రెడ్డికి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. అంబానీ, అదానీలకు తప్ప సామాన్య మానవునికి మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరల పెంపు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో సాధారణ ప్రజానీకానికి బతుకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు, ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్లో లో బ్యారెల్ చమురు ధర అంతే ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రెట్టింపయ్యాయని విమర్శించారు. కేంద్రప్రభుత్వ తిరోగమన విధానాలతో అంతర్జాతీయంగా రూపాయి విలువ కూడా దిగజారిందని నిప్పులు చెరిగారు. ప్రధాని నరేంద్ర మోడీ ఏ దేశంలో పర్యటించినా, కొన్ని రోజుల్లోనే ఆ దేశంలో అదానీకి వాణిజ్యపరంగా మేలు జరుగుతోందని, ఇది దేశాన్ని తాకట్టు పెట్టి అదానీకి మేలు చేసే చర్యగా అభివర్ణించారు.



## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండి

### – ఉప్పల్ నియోజకవర్గం ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివారం ఉప్పల్ డివిజన్ న్యూ భరత్ నగర్ లో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,బజార్ జగన్నాథ్ గౌడ్ , లింగంపల్లి రామకృష్ణ ,తుమ్మల దేవి రెడ్డి ,ఈగ ఆంజనేయులు ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,సుంకు శేఖర్ రెడ్డి ,గౌరిగ నగేష్ ,అర్కల మదన్ గౌడ్ తోకట రాజు , మధుసూదన్ రెడ్డి ,ప్రశాంత్ రెడ్డి ,అన్వర్ పశ ,వెంకటేష్ ,పండ్ల బాలయ్య ,ఈగ రాజెష్ ,గౌరిగ మహేష్ ,కావాలి రామ్ ,సుబ్బా రెడ్డి ,ప్రేమ్ ,మెనంపల్లి కిషోర్ ,అఫ్జల్ ,చిన్న ,వీరప్ప ,పాల్గొన్నారు.



## నూతన సమన్వయ కమిటీ ఏర్పాటు

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 21 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి అధ్యక్షతన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 5వ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొన్ని సమగ్రంగా చర్చించి నూతన 5డివిజన్ అధ్యక్షుడిగా మునికుంట్ల కిరణ్ కుమార్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...త్వరలో డివిజన్ పూర్తి స్థాయి కమిటీ ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేయడంలో అందరం కలిసి సమిష్టిగా కృషి చేస్తామని, నాపై నమ్మకంతో ఈ అవకాశానికి కల్పించినందుకు మేయర్, కార్పొరేటర్లు, డివిజన్ నాయకులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,నాయకులు బండారి రవీందర్, ఏనుగు మనోరంజన్ రెడ్డి,రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, పింగళి జోగిరెడ్డి, 5వ డివిజన్ సీనియర్ నాయకులు దుబ్బాక నరేందర్ గౌడ్, గుళ్లేపల్లి సత్యనారాయణ గౌడ్, ప్రదీప్ కుమార్, ప్రమోద్ కుమార్, రాజు, మల్లేష్ యాదవ్, మైనారిటీ ప్రెసిడెంట్ సుభాన్, బీపీఎం కాలనీ, ఇతర కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రాలయ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– నాచారం ప్రధాన రహదారిపై పొలిమేరపై అంతస్తులో సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రిని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించడం జరిగింది. అత్యాధునిక పరికరాలతో కంటి ఆపరేషన్లు కూడా చేసే సదుపాయాలు కలిగిన ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే హాస్పిటల్ గా యాజమాన్యం డాక్టర్ వరప్రసాద్ మరియు డాక్టర్ దృశ్య లను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు సాయి జన్ శేకర్ మేకల ముత్యంరెడ్డి కాలేరు జై నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ తన్ను అరెస్ట్ ..



హైదరాబాద్ 21 ఏప్రిల్ (వాయిస్ టుడే) హైదరాబాద్ కమిషనరేట్‌లో 25 క్రిమినల్ కేసుల్లో ప్రమేయం ఉన్న మహ్మద్ మెహ్రాజ్ ఖాన్ ఏ మొహద్ తన్ను ఏ తన్వీర్‌ను మధురా నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల, అతను ఈ క్రింది మూడు కేసులలో పాల్గొన్నాడు. సమస్యలను ఎదుర్కొంటున్న స్థానిక పౌరుల సమాచారం ఆధారంగా, GHMC అధికారులు, మహ్మద్ తన్వీర్ ఏ తన్ను అనే రౌడీ షీటర్ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని మరియు ప్రభుత్వ నాలాను అక్రమంగా ఆక్రమించారని మరియు ప్రభుత్వంలో గోడ మరియు ఫెన్సింగ్‌ను నిర్మించారని పేర్కొంటూ ఫిర్యాదు చేశారు. చట్టవిరుద్ధంగా ఇనుప షెడ్లను ఏర్పాటు చేయడం ద్వారా భూమి మరియు జంతువులు మరియు పక్షులను పెంచడం. ఇది కాకుండా, అతను నాలా ప్రక్కనే ఉన్న రహదారి యొక్క ఫుట్‌పాత్‌ను ఆక్రమించాడు, తద్వారా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్నారు. కష్టాలొచ్చినా అతడి భయంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. 20-01-2024 నుంచి హత్యాయత్నానికి పాల్పడి, తన సహచరులతో కలిసి పరారీలో ఉండి సంగారెడ్డి, జహీరాబాద్, బీదర్, హుమ్నాబాద్, కర్నూలు, గుంటూరు, విజయవాడ, పూణె తదితర ప్రాంతాలకు మకాం మార్చాడు. అరెస్టును నివారించడం మరియు సాక్ష్యాలను అదృశ్యం చేయడానికి సాక్షులను ప్రభావితం చేయడం. విశ్వసనీయ సమాచారం అందుకున్న మధుర నగర్ పోలీసులు 20-04-2024న మాదాపూర్‌లో అతన్ని పట్టుకుని గౌరవనీయమైన కోర్టులో హాజరుపరిచారు, అక్కడ XIV ACMM మేజిస్ట్రేట్ అతన్ని 04-05-2024 వరకు జ్యుడిషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు. వివిధ నేరాలకు పాల్పడిన వ్యక్తి ను ఆదివారం సాయంత్రం చంచల్‌గూడ జైల్ కి తరలించారు. చట్టాన్ని ఉల్లంఘించి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, పరిసరాల్లోని సామాన్య ప్రజల మనసుల్లో భయాందోళనలు సృష్టించే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల భద్రతకు ఉండాలని హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కట్టుబడి ఉన్నారని సామాన్య ప్రజలకు తెలియజేసారు.



## పీర్జాదిగూడ కార్పొరేషన్ నుండి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 21 మేడిపల్లి : పీర్జాదిగూడ కార్పొరేషన్ లోని బుద్ధ నగర్ లో 12 వ డివిజన్ అమర్ సింగ్,13 వ డివిజన్ తూముకుంట లక్ష్మి ప్రసన్న శ్రీధర్ రెడ్డి,22వ వార్డు భీం రెడ్డి నవీన్ రెడ్డి, ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన భారీ సంఖ్యలో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. చేరికల సమావేశానికి ముఖ్య అతిధులు గా పట్నం సునీత మహేందర్ రెడ్డి, తనయుడు పట్నం రినీష్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు చేరికల కమిటీ వేముల మహేష్ గౌడ్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యుటీ మేయర్ మరియు కార్పొరేటర్ లు, కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు,సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "అగ్రవర్ణాల"ఆధిపత్యం అంతం కావాలి..!

**విజయవంతంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 270వ ఆదివారం జ్ఞానమాల..!**

**ప్రతి భారతీయుడు రాజ్యాంగాన్ని చదవాలి..!**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య..!**



వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 22 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారంతో జ్ఞానమాల కార్యక్రమం 270 ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన ఆశయాలను ఆకాంక్షలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిన ఇంకా అధిక శాతం జనాభాలో రాజ్యాంగం పట్ల అవగాహన లేదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యత తెలవకపోవడం విచారకరమని,దేశంలో అతి తక్కువ సంఖ్యలో ఉన్న కొన్ని కులాలు మాత్రమే రాజ్యాధికారాన్ని చేపట్టి మిగతా అన్ని వర్గాలను శాసిస్తున్నాయని,దళిత,గిరిజన, బహుజనులు దేశ జనాభాలో 80 శాతం ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఏ రంగంలోనూ అభివృద్ధి చెందలేదని, ప్రపంచంలో ఏ దేశంలో లేని రాజ్యాంగం భారత్ సొంత మని, కుల,మత,వర్గ,విభేదాలకు తావు లేకుండా పేద,ధనిక అనే తేడా లేకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమాన హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని,ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని తెలుసుకొని ఆచరించినప్పుడే అంబేద్కర్ కలలగన్న భారతదేశ నిర్మాణం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు, రాజాసింగ్, చంచల నర్సింగరావు, బండారి సాయి, నత్తి విజయ్ కుమార్, బెక్కం శివ, యేసు రాజు, సవరపు బయన్న, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతదేశ అభివృద్ధి ప్రదాత నరేంద్ర మోడీ.. మరోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీకే అర్హత

## మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):–రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆయన ఇచ్చిన హామీలన్నీ దొంగ హామీలేనని, నేటీ వరకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం శోచనీయమని మల్కాజ్గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో బీజేపీ నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, బేతి శుభాష్ రెడ్డి, మాజీ ఎంఎల్సీ జనార్ధన్ రెడ్డి, ఎంబీసీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ,

మోహన్ రెడ్డి,గణేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ పేదల బ్రతుకులు తెలిసిన వాళ్ళం, సన్నబియ్యం పథకం తెచ్చిన వాళ్లం, మల్కాజిగిరి ఎంపీగా అవకాశం తనకు ఇవ్వండనీ, పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే భాద్యత నాదని, మల్కాజిగిరి పరిశ్రమలు, ఐటీ టవర్లు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.

ఉప్పల్ లో డ్రైనేజీలు, సీసీ రోడ్లు వేయించే భాద్యత నాదని, బి.ఆర్.ఎస్ కు ఓటు వేస్తే వృధా అని,కాంగ్రెస్ కి ఓటు వేసినా రాహుల్ ప్రధాని కాలేరని, రేవంత్ హామీలు అన్నీ దొంగ హామీలేనని, వీరి వల్ల దేశానికి ఒరుగ పెట్టేది ఏమీ లేదని, వచ్చేది మోడీ ప్రభుత్వం మేనని భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేస్తారని, ఆయనే దేశ అభివృద్ధి ప్రదాత అని ఆయన కొని యాడారు. 2500 రూ. మహిళలకు ఇవ్వలేదు,కల్యాణలక్ష్మికి తులం బంగారం ఊసులేదు,జీరో కరెంటు బిల్లు ఇవ్వడం లేదు, పేద కూలీలకి 12 వేలు, రైతుకు ఎకరాకు 15 వేలు ఏవీ ? 24 గంటల కరెంట్ దేవుడు ఎరుగు..రేవంత్ హయాంలో మోటర్లు ట్రాన్స్ఫార్మర్ల కాలిపోతున్నాయన్నారు.కేసీఆర్ అప్పుల పాలు చేశారని, ఎన్నికల ముందు చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు లంకెబిందలు లేవు,చిప్ప చేతికి ఇచ్చారని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రేవంత్ హామీలు అమలు చేయకపోతే బస్తీలకు రానివ్వం.

గల్లాపట్టి అడిగి హామీలు అమలు చేసే భాద్యత నాదన్నారు. మనం తింటున్న రేషన్ బియ్యం మోదీ అందిస్తున్నారు. 80 కోట్ల మందికి 5 కేజీల చొప్పున 10 ఏళ్లపాటు అందిస్తున్న బిడ్డ మోదీ అని,12 కోట్ల మందికి టాయిలెట్స్ కట్టించారని,మనవిశ్వాసాలు కాపాడుతూ దేశం సుభిక్షంగా ఉంచడం కోసం అయోధ్య రామాలయాన్ని నిర్మించి జాతికి అంకితం చేయడమే కాదు ప్రతి ఇంటికి అక్షింతలు పంపించారన్నారు. టెర్రరిస్టులు ఎక్కడ ఉన్నా మట్టుబెడుతూ రక్షణ అందిస్తున్న నాయకుడు మోదీ అని,నేను పిలిస్తే పలుకుతా.. సమస్య ఏదైనా పరిష్కారం చేస్తానన్నారు.డబ్బులు ఇచ్చి, మద్యం తాగించి మభ్యపెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తుందని, అందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండండన్నారు. ఢిల్లీలో మోదీ ని, మల్కాజగిరిలో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించండని మల్కాజ్గిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్లోని సినిమా కళాకారులు చిత్రరంగంలో రాణించాలి

**పైలం పిలగా మూవీ యూనిట్కు అభినందనలు**

**పైలం పిలగా సినిమా పాటల విడుదల సందర్భంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్ కుమార్**




కరీంనగర్ ఏప్రిల్ 21(వాయిస్ టుడే )హనుమాన్ జయంతి సందర్భంగా పైలం పిలగా సినిమా యూనిట్ చిత్రంలోని హనుమాన్ అనంతం జై చిరంజీవ పాటను ఆదివారం కరీంనగర్ లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యువత, సినీ కళాకారులందరూ తెలుగు సినిమా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు.తెలంగాణ యాస భాష సంస్కృతి తెలుగు సినిమా కి ట్రెండ్ గా మారిందని,ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ సినిమా రంగం లో తమ సత్తా చాటాలన్నారు. 'పైలం పిలగా ' సినిమా వంద శాతం పూర్తిగా కరీంనగర్ లోనే షూటింగ్ జరుపుకోవడం , ఈ సినిమా నిర్మాత, దర్శకుడు, హీరో కరీంనగర్ వాసులే కావడం సంతోషకర విషయమన్నారు.హ్యాపీ హార్స్ ఫిలిమ్స్ నిర్మాణంలో రామకృష్ణ బొద్దుల, ఎస్.కె . శ్రీనివాస్ నిర్మాతలు గా ,ఆనంద్ గుర్రం దర్శకత్వం వహించిన పైలం పిలగా చిత్రం పెద్ద సక్సెస్ కావాలని ఆకాంక్షించారు. మూవీ యూనిట్ కు, చిత్రంలో పనిచేసిన నటీనటులందరికీ బండి సంజయ్ ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. చిత్ర యూనిట్ సభ్యులు మాట్లాడుతూ పైలం పిల్లగా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హాస్య భరిత వ్యంగ చిత్రంగా పైలం పిలగా అతి త్వరలో రిలీజ్ కానుందన్నారు. మూవీలో వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ హీరో గా, పరేషాన్ ఫేమ్ పావని కారణం హీరోయిన్ గా నటించారని, ఇంకా ఈ చిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శ్రీను, మిర్చి కిరణ్ తదితరులు నటించారన్నారు. యశ్వంత్ నాగ్ మ్యూజిక్ అందించిన ఈ చిత్రం లో ఆరు పాటలను రామ్ మిర్యాల, చిత్ర, శ్రావణ భార్గవి ఆలపించారని, కెమెరా సందీప్ బద్దుల, ఎడిటింగ్ రవితేజ కూర్మన, స్టైలిష్ హారిక పొట్ట, లిరిక్స్ ఆనంద్ గుర్రం, అక్కల చంద్రమౌళి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ సంతోష్ ఒడ్నల , సహా నిర్మాతలు గా కృష్ణమసునూరి, రవి వాషింగ్టన్, విజయ్ గోపు వ్యవహరించారని తెలిపారు.



## బండి సంజయ్ ఎంపీగా ఉండి బడి తేలేదు.. గుడి తేలేదు

**బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్**

**రాష్ట్రంలో తాను ఎమ్మెల్యేగా, కేంద్రంలో వినోద్ కుమార్ ఎంపిగా కొట్లాడి నిధులు తెస్తాం**

**తెలంగాణ సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించే గొంతు ఉండాలి – ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 21( వాయిస్ టుడే): కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ బడి తేలేదు. గుడి తేలేదని ఐదు సంవత్సరాలు ఎంపిగా నియోజకవర్గం అభివృద్ధి మాట దేవుడెరుగు ఆలయాల అభివృద్ధి కోసం ఐదు రూపాయలు తేలేదన్నారు బిఆర్ఎస్ అభ్యర్థి బి వినోద్ కుమార్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిఆర్ఎస్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ కొత్తపల్లిలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణకు 23 నవోదయ పాఠశాలలు రావల్సి ఉంటే పదేళ్ళ బిజెపి పాలనలో ఒకటంటే ఒక్క నవోదయ పాఠశాలకూడా రాలేదని విమర్శించారు. నవోదయ పాఠశాల ఎందుకు తీసుకురాలేదంటూఓట్లకోసం వచ్చే బండిసంజయ్ ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎంపి పదవి ఏమైన బండి కోసం తీసుకువచ్చారా. ఎమ్మెల్యేగా ఓడిపోతే ఎంపిగా పోటీ చేసేందుకు కరీంనగర్ ఎంపి పదవి పునరావాసమా అంటూ నిలదీశారు. బండి సంజయ్ 5 సంవత్సరాల కాలంలో ఒక్కసారైనా జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరయ్యారా..? ప్రజా సమస్యలు పట్టించుకున్నారని నిలదీశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత హక్కుల గురించి పార్లమెంట్ లో గళమెత్తి ప్రశ్నించే గొంతుక కావాలన్నారు. కరీంనగర్ ఎంపిగా వినోద్ కుమార్ స్మార్ట్ సిటీ, ట్రిపుల్ ఐటి తీసుకువచ్చాడన్నారు. అయితే 2019లో ఓడిపోవడంతో ట్రిపుల్ ఐటికూడా రాకుండా పోయిందన్నారు. కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ గెలిస్తే ఎమ్మెల్యే తాను రాష్ట్రంలో ఎంపిగా వినోద్ కుమార్ పార్లమెంట్ లో పోరాడి డబుల్ ఇంజన్ లా పనిచేసి నిధులు తీసుకువస్తామన్నారు. దీంతో కరీంనగర్ అభివృద్ధి లో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్ సీనియర్ నాయకులు బండ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్

జమ్మికుంట ఏప్రిల్ 21 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజక వర్గం లోని జమ్మికుంట,సింగాపూర్,తనుగుల,గ్రామలలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్, అలాగే ఆదివారం రోజున అమెరికా లో రోడ్డు ప్రమాదం లో మరణించిన హుజూరాబాద్ పట్టణ ప్రముఖ వైద్యుని కుటుంబాన్ని పరామర్శించి ప్రఘడ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వయస్సు శారీరానికే కానీ మనసుకు కాదు

**జెజ్జారం చంద్రకుమార్ రిటైర్డ్ హైకోర్టు జడ్జి**



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 21( వాయిస్ టుడే): వయస్సు శారీరానికే కాని మనసుకు కాదని ఉమ్మడి రాష్ట్ర రిటైర్డ్ హైకోర్టు జడ్జి చంద్రకుమార్ అన్నారు. కరీంనగర్లోని ఎస్బిఎస్ ఫంక్షన్ హాల్లో కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ విశ్రాంత ఉద్యోగుల సహస్ర చంద్ర దర్శకులకు ( 80 సంవత్సరాలు దాటిన) వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సద్గుణ సంపత్తి గలవారి జీవితాలు ఎల్లప్పుడూ సమాజానికి అనుసరణీయమే అన్నారు. మహానుభావులు తమ చైతన్యశక్తిని సమాజానికి అందించాలన్నారు. ఎంత మితంగా మాట్లాడితే అంత మేలు జరుగుతుందన్నారు. తక్కువగా మాట్లాడినప్పుడు సత్యమే పలకగలమన్నారు. మితవాక్యం హితవాక్యం కావాలన్నారు. శరీరాలు అశాశ్వతాలని మనం చేసిన మంచి సమాజంలో శాశ్వతంగా నిలిచి ఉంటుందన్నారు. వోపా రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి మాట్లాడుతూ మన జీవితం నాలుగు దశలనూ అధిగమించి అంత్యకాలంలో రాలిపోవాల్సిందేనని కాని మనిషి జీవితం అర్ధాంతరంగా అర్ధరహితంగా ముగిసిపోకూడదన్నారు. మన జీవితాలు ఇతరులను చీకటి నుండి వెలుగుకు మళ్లించే మార్గదర్శకాలు కావాలన్నారు. వోపా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కట్ట విష్ణువర్ధన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వహబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ ఆచార్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, మొగ్గుంపూర్ విశ్వబ్రాహ్మణ కాలనీ అధ్యక్షులు గద్దె సత్యనారాయణతోపాటు యాస్వాద అంజయ్య, బండ్ల శివప్రసాద్, వంగల అనోధరాచారి, ఎర్రోజు భీష్మాచారి, తిప్పర్తి అంజయ్య తదితరులు పాల్గొనగా సహస్ర చంద్ర దర్శకులు తిప్పర్తి ఆనందం నాగలక్ష్మి, సంగోజు రామక్రిష్టయ్య వజ్రమ్మ, శ్రీరామోజు చిరంజీవాచారి లలితాదేవి. కొత్తూరి శంకరయ్య సరోజ, గౌరీశంకర్ యశోద, వెంకటేశ్వర్లు రాజలక్ష్మి, వడ్లూరి వెంకటేశ్వర్లు చంద్రకళ దంపతులను ఘనంగా సన్మానించారు.

## అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హుజూరాబాద్ విద్యార్థి మృతి



ఏప్రిల్ 21 (వాయిస్ టుడే) హుజురాబాద్: అమెరికాలోని అరిజోనా రాష్ట్రం ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో హుజురాబాద్ కు చెందిన ముక్క నివేష్ (20) మృతి చెందాడు. మృతుడు ప్రముఖ వైద్యులు డాక్టర్ ముక్క కృష్ణ మూర్తి మనువడు. డాక్టర్ నవీన్,స్వాతి ల కుమారుడు. వివరాల్లోకి వెళితే ముక్కనివేశ్ గత సంవత్సరం జనవరిలో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ చేయడానికి అరిజోనా రాష్ట్రం లోని ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ లో జాయిన్ అయ్యాడు.ప్రస్తుతం నివేశ్ రెండో సంవత్సరం చేస్తున్నాడు. కళాశాలకు వెళ్లి తిరిగి కారులో వస్తుండగా వెనుక నుంచి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో నివేష్ తో పాటుగా తన సహచర విద్యార్థి గౌతమ్ సైతం మృతి చెందినట్లు నివేష్ తల్లిదండ్రులు నవీన్,స్వాతి లు తెలిపారు. కాగా సంఘటన పై అరిజోనా పోలీసులు సమాచారం అందించడంతో తదుపరి చర్యల కోసం ముక్క డాక్టర్ల అభిమానులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పోలీసులు 00026879/2024 ద్వారా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## గ్రామాల్లో నత్తనడకన సాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**తేమ శాతం సాకుతో ఆలస్యం**

**అన్నదాతలను వెంటాడుతున్న ఆకాలవర్శాలు**

చొప్పదండి,ఏప్రిల్ 21( వాయిస్ టుడే): చొప్పదండి మండల పరిధిలోని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు తేమ శాతం పేరుతో నత్తనడకన సాగుతున్నాయి. మరోవైపు ఆకల వర్షాలు అన్నదాతలను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి కొన్ని గ్రామల్లో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి నోచుకోలేదు. ఐకేపీ , సహకార సంఘం ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం ఇరవై రోజుల క్రితం ఆదేశాలు జారీచేసిన%శీ%దున అధికారులు కొనుగోళ్లు వేగవంతంగా అయ్యేలా చర్యలు తీసుకోవాలని గ్రామాల్లోని రైతులు కోరుతున్నారు. తేమ, తాలు సాకుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా అన్ని సరిగ్గా ఉన్న రైతుల వడ్లు అదనంగా రెండు లేదా మూడు కిలోల తరుగు తీయకుండా, కాంట వేసిన తరువాత మిల్లర్లు కోత పెట్టకుండా నిబంధనల ప్రకారం కొనుగోళ్లు సాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులకు వివాహా వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**యువజన కాంగ్రెస్ నాయకుడు నిజానపురం చందు ఆద్వర్యంలో మజ్జిగ పంపిణీ**

చొప్పదండి, ఏప్రిల్ 21( వాయిస్ టుడే): చొప్పదండి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర బిసి మరియు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులకు పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న చందుకు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, కౌన్సిలర్ పెరుమాండ్ల గంగన్న, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, నాయకులు మునిగాల చందు, ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్, చిలుక లింగయ్య, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, తిరుపతి, ఉదారం వేణు, జహంగీర్ పాల్గొన్నారు.




## జాతీయ సివిల్ సర్వెంట్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఐఏఎస్ అధికారులకు ఘన సన్మానం

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 21( వాయిస్ టుడే): ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ సివిల్ సర్వెంట్స్ దినోత్సవం" ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కరీంనగర్ పౌర సమాజం పక్షాన లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు, అంతర్జాతీయ లయన్స్ సేవా సంస్థ సీనియర్ సభ్యులు, విశ్రాంత ప్రధానాచార్యులు లయన్, కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి కరీంనగర్ జిల్లా ఐఏఎస్ అధికారులను ఘనంగా సన్మానించి వారికి నేషనల్ సివిల్ సర్వెంట్స్ డే శుభాకాంక్షలు తెలియదేశారు. కరీంనగర్ జిల్లాలో సేవలందిస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతీక్ దేశాయ్, అసిస్టెంట్ ట్రేయినీ కలెక్టర్ అజయ్ యాదవ్లను డా: బుర్ర మధుసూదన్ రెడ్డి శాలువలతో సన్మానించి పుస్తకాలను అందించారు. ఐఏఎస్, ఐపిఎస్ లాంటి సివిల్ సర్వీసుల్లో అవిశ్రాంతంగా అమూల్యమైన సేవలు అందిస్తున్న సివిల్ సర్వెంట్స్ నవభారత నిర్మాణంలో "స్టీల్ ఫ్రేమ్ ఆఫ్ ఇండియా"గా నిలుస్తూ దేశాభివృద్ధిలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్నారని కెప్టెన్ రెడ్డి కొనియాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సివిల్ సర్వెంట్స్ నిలుస్తూ సమ్మిళిత సుస్థిరాభివృద్ధి దిశగా అత్యుత్తమ సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతీక్ దేశాయ్, అసిస్టెంట్ ట్రేయినీ కలెక్టర్ అజయ్ యాదవ్లు డా: కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 22 ఏప్రిల్ 2024



## సీతారామచంద్ర ఆలయ ప్రాణ ప్రతిష్ట

### హాజరైన చిన్న జీయర్ స్వామి

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామ వాస్తవ్యులు చల్మెడ లక్ష్మి నరసింహా రావు ఆధ్వర్యంలో నిర్మించిన "హనుమత్సమేత శ్రీ సీతా రామచంద్ర స్వామివారి ఆలయం, ఆళ్వారాచార్య ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవం"లో పాల్గొన్న శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా జరిగిన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న చెల్మెడ లక్ష్మీ నరసింహారావు కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.




## ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

చందుర్తి వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో గ్రామంలోని హనుమాన్ స్వాములకు ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు కందాలై వెంకట రమణాచార్యులు ఆలయ కమిటీ సభ్యులు పో%శీ%చెట్టి రాములు, మల్లా ల్లారపు రాజయ్య, కొత్త గణేష్, మళ్ళారపు కిషన్, పాటి సుధాకర్,మెరుగు తిరుపతి,పిట్టల గణేష్, ఈసరి శ్రీనివాస్, మాదం బాబు, పొంచేట్టి తిరుమల్, నగురం తిరుపతి, నేదురి కాశయ్య, నెదూరి మోహన్, అనిల్, నగురం మనోహర్, గూడూరి రవీందర్, పిసరీ సతీష్, నెదూరి శ్రీనివాస్ మరియు హనుమాన్ మాళదారణ స్వాములు,మహిళ భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి



కరీంనగర్ ఏప్రిల్ 21(వాయిస్ టుడే )లోకసభ ఎన్నికల కోడ్ ప్రకటించబడి, మే నెల 13వ తేదీన ఎన్నికలు ఉన్నందున, ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల విధుల్లో పోలీసులు నిమగ్నమై ఉంటారని, కరీంనగర్ కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఎటువంటి ఫిర్యాదులు స్వీకరించబడవని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిబంధనలు రేపటి నుండే అనగా తేదీ 22 ఏప్రిల్ 2024 రోజు నుండే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఎన్నికలు ముగిసిన అనంతరం అనగా మే 14 వ తేదీ నుండి కమీషనరేట్ కంప్లైంట్ సెల్ నందు ఫిర్యాదుల స్వీకరణ యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఇట్టి విషయాన్నీ ప్రజలు గమనించి, సహకరించగలరని విజ్ఞప్తి చేసారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జంగం అంజయ్య



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 21: బోయినపల్లి మండలం దుంద్రపల్లి గ్రామానికి చెందిన జంగం అంజయ్యను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇట్టి నియామక పత్రాన్ని ఈ రోజు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జంగం అంజయ్య కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జంగం అంజయ్య మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన బీసీ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,ప్రభుత్వ విప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు మరియు బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించటానికి కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఏనుగుల కనుకయ్య, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోయిని ఎల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగుల వంశీ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ ఆకుల అజయ్, ప్రదీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 21: రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నదాతలు ధీమాగా ఉండాలని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తడిసిన ధాన్యాన్ని,మొలకలు వచ్చిన ఈ చివరి గింజ కొనే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని అన్నారు. రైతులు ధీమాగా ఉండి తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరను పొందాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# దేశ ప్రగతి, రక్షణ మోదీతోనే సాధ్యం

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల్లారా బీజేపీకి మద్దతివ్వండి**

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్**

**బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన గట్ల నర్సింగాపూర్ మాజీ సర్పంచ్ సహా పలువురు బీఆర్ఎస్ నాయకులు**



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 21( వాయిస్ టుడే): దేశ ప్రగతి, రక్షణ ప్రధానమంత్రి నరేంద్రమోదీతోనే సాధ్యమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. దేశ భవిష్యత్తు, సుస్థిర ప్రగతిని కోరుకునే వారంతా బీజేపీకే ఓటేయాలని పిలుపునిచ్చారు. స్థానిక, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎవరికి ఓటేసినప్పటికీ దేశ భవిష్యత్తు కాంక్షించే కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులంతా పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకి మద్దతివ్వాలని కోరారు. భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య సిరిసిల్లలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సారయ్యతోపాటు ఆయన అనుచరులకు కాషాయ కండువా కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించారు. బండి సంజయ్ మాట్లాడుతూ 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన మరుక్షణమే పేదలకు అంకితం కావాలని సంకల్పం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్" స్ఫూర్తితో ప్రజల జీవితాల్లో మార్పు కోసం నిరంతరం క్రుషి చేస్తున్నారని తెలిపారు. మోదీ పాలనలో 25 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని, దళారుల ప్రమేయం లేకుండా దాదాపు 30 లక్షల కోట్ల రూపాయలను నేరుగా పేదలు, రైతులు, మహిళలు, యువ లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారని వివరించారు. ప్రతి గ్రామానికి కరెంటు, ఇంటింటికీ నల్లా నీరు చేరుతోందని, ఆయుష్మాన్ యోజన, జన్ ఔషధి కేంద్రం కోట్లాది మందికి వరంలా మారాయన్నారు. 4 కోట్ల మంది పేదలకు ఇండ్లు కట్టించడమే కాకుండా 30 లక్షలకుపైగా మరుగుదొడ్లు నిర్మించిన ఘనత మోదీదేనన్నారు. అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటూ భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు యత్నిస్తున్నారని తెలిపారు. "అయోధ్యలో రామ మందిర నిర్మాణం 5 వందల ఏళ్ల హిందువుల చిరకాల వాంఛను నెరవేర్చిన మహానుభావుడు నరేంద్రమోదీ. 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్ ప్రజలకు స్వాతంత్ర్యం అందించిన నాయకుడు. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళల సంకెళ్లను తెంచి స్వేచ్ఛను అందించిన నేత అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను కల్పించే దిశగా బిల్లును ఆమోదించిన మహనీయుడు. చంద్రయాన్-3 ద్వారా చందమామపై భారత త్రివర్ణ పతాకాన్ని గగన వీధుల్లో ఎగురవేసిన యోధుడు, జి-20 సమావేశాలకు అధ్యక్షత వహించి విజయవంతంగా ప్రపంచానికి మార్గనిర్దేశం చేసిన లీడర్."అని కొనియాడారు. అలాంటి గొప్ప లీడర్ కు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మద్దతివ్వాల్సిన అవసరం ఉందన్నారు.



## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా పోషమ్మ బోనాలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు గౌడ కులస్తుల కులదైవమైన ఎల్లమ్మ సిద్ధోగం లోభాగంగా గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి ఆదివారం పోచమ్మ బోనాలను నిర్వహించారు. మహిళలు ఉపవాసంతో ఇంటికో బోనం చొప్పున నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పుల మధ్య శివశక్తుల కూనగల మధ్య బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య పోషమ్మ తల్లి ఆలయానికి వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమాలు మూడు రోజులపాటు జరుగుతాయని ఆదివారం పోచమ్మ బోనాలతో కార్యక్రమం మొదలై మంగళవారం ఎల్లమ్మ తల్లి బోనాలు బుధవారం ఎల్లమ్మ కళ్యాణం తో ఉత్సవాలు ముగుస్తాయని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి సువీన్ యాదవ్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 21: చొప్పదండి నియోజక వర్గ బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రటరీ కొమ్మన బోయిన నువ్వు యాదవ్ కాంగ్రెస్ పార్టీ లో ఆదివారం చేరారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సువిన్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సువిన్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## వరంగల్ ఏనుమాముల ప్రాంతానికి చెందిన వ్యక్తి అదృశ్యం



వరంగల్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే) వరంగల్ ఏనుమాముల ముసలమ్మ కుంట గ్రామానికి చెందిన మడిశెట్టి రమేష్ తండ్రి ఎల్లయ్య వయస్సు 49 సంవత్సరములు గత కొంత కాలం నుండి సెకండ్ హ్యాండ్ లారీల అమ్మకాల వ్యాపారం చేస్తూ నష్టపోయి అప్పుల పాలు అయినాడు దీంతో అప్పటినుండి ఇరువురి భార్యాభర్తలు మధ్య గొడవ జరుగుతూ ఉండేది తేదీ ఏప్రిల్ 19న మళ్లీ భార్యతో గొడవపడి సాయంత్రం నాలుగు గంటలకు ఇంట్లో నుంచి వెళ్లిపోయినాడు కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల ఇంట్లో ఎంత వెతికినా అప్పటినుండి రమేష్ ఆచూకీ తెలియలేదు దీంతో రమేష్ భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏనుమాముల ఎస్ఐ శ్రీకాంత్ ప్రెస్ మీట్ లో తెలియజేశారు రమేష్ ఆచూకీ తెలిస్తే ఈ క్రింది నెంబర్లలో ఫోన్ చేసి సంప్రదించగలరని ఏనుమాముల సీఐ పులి రమేష్ తెలియజేశారు. సిఐ ఏనుమాముల 8712685120, ఎస్ఐ ఏనుమాముల 8712685133, ఏనుమాముల పోలీస్ స్టేషన్ 8712685081.



## CPI పార్టీ నుంచి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో బీజేపీలో భారీ చేరికలు..

వరంగల్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ) వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ కు చెందిన AIYF జిల్లా కో కన్వీనర్ పోలెపాక పవన్ కుమార్ మిత్రబృందం సుమారు 50 మంది ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో ఆదివారం నాడు బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ యావత్ భారతదేశం యొక్క యువతకు ఆదర్శం మన నరేంద్ర మోడీ. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పనిచేయడానికి మీరందరూ ముందుకొచ్చి బిజెపి పార్టీలో చేరడం సంతోషకరం. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఆరు రమేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలనీ మరియు మీకు ఎలాంటి కష్టమొచ్చినా కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనాది అని అయన అన్నారు. పార్టీలో చేరినవారిలో నరేష్, తరుణ్, హేమంత్, రాకేష్, ప్రవీణ్, రిక్కీ, ఆశిష్, వంశీ తదితరులు ఉన్నారు.

# దేశంలో,రాష్ట్రంలో రామరాజ్యం రావాలి

**రాజన్న సిరిసిల్ల పట్టణంలో బిజెపి భారీ బైక్ ర్యాలీ**

**పాల్గొన్న బిజెపి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్**

**శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీగా బిజెపిలో చేరికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 21 : దేశంలో రాష్ట్రంలో రామరాజ్యం కొనసాగడం కోసం తప్పకుండా రాముని పేరు చెప్పుకుంటాం అని ఓట్ల కోసం,రాజకీయం కోసం కాదు భక్తి కోసం అని కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం సిరిసిల్లలో బైక్ ర్యాలీలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్ అనంతరం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు... రైతుల కోసం ఉద్యోగాల కోసం పోడు భూముల సమస్యల కోసం బిజెపి పార్టీ నాయకులు కొట్లాడి జైలుకెల్లారని, రాష్ట్రంలో అమలవుతున్న అనేక పథకాలకు నిధులను ఇచ్చింది నరేంద్ర మోడీ అని అన్నారు. తెలంగాణలో పార్లమెంట్ నామినేషన్లు ప్రారంభమైన కానీ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని ఇంకా కూడా ప్రకటించలేదని, ఆ పార్టీకి అభ్యర్థి దొరకడం లేదని దొరికిన గెలవదు అని అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే నేతన్న దీక్షకు భయపడి కాంగ్రెస్ ప్రభుత్వం 50 కోట్ల బకాయిలను సిరిసిల్ల నేతన్నలకు మంజూరు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో





బండి సంజయ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బిజెపిలోకి భారీగా నాయకులు, కార్యకర్తలు, మహిళలు చేరిక అయ్యారు.





# మీ ఆశీర్వాదంతో కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా...
# కరీంనగర్‌కు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ తెస్తా

**కాంగ్రెస్ కు అభ్యర్థులు లేరు....**
**బీజేపీ అభ్యర్థి చేసిందేమీ లేదు**

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి**
**బోయినపల్లి వినోద్ కుమార్**

**బోయినపల్లిలో రోడ్ షో కార్యక్రమానికి హాజరు**

**నేనుం ఎంపీగా గెలిచాక బోయినపల్లి**
**మండల కేంద్రాన్ని దత్తత తీసుకుంటా**

**కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయి**

**ఎంపీగా గెలిపిస్తే ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు**
**తెచ్చి అభివృద్ధి చేస్తా**

**బండి సంజయ్ ఐదేళ్లలో చేసిందేమీ లేదు**

**కాంగ్రెస్ అబద్దాలు నమ్మి ప్రజలు**
**మోసపోయారు...ఇప్పుడు మళ్లీ మోసపోవద్దు**

**ఆరు గ్యారెంటీ లు అమలు చేయలేక**
**కాంగ్రెస్ ఆగం అవుతుంది**

**ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలి**

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఏప్రిల్ 21: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా పార్లమెంట్ లో కొట్లాడి కరీంనగర్ కు స్కిల్ డెవలప్ సెంటర్ తీసుకొస్తానని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. చొప్పదండి నియోజకవర్గములోని బోయినపల్లి మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో బోనాలతో స్వాగతం పలుకగా ఒగ్గు కళాకారుల విన్యాసాలతో అంబేద్కర్ కాలనీ నుండి బస్టాండ్ వద్దకు రోడ్ షో నిర్వహించారు . అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు



ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఐదేళ్లలో బండి సంజయ్ ప్రజలకు ఒరగబెట్టింది ఏం లేదని...మతరాజకీయాలు చేస్తూ బండి సంజయ్ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారని...బండి సంజయ్ కి అభివృద్ధి చేయడం చేతగాక పూటకో మాట...రోజుకో వేషం వేస్తున్నాడని అన్నారు. బండి సంజయ్ అసమర్థత కారణంగానే కరీంనగర్ కు వచ్చిన ట్రిబుల్ ఐటీ ని బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలకు ప్రతి ఏటా వచ్చే నిధులు బండి సంజయ్ తెచ్చినట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. 2014 నుంచి 2019 వరకు నేను ఎంపీగా ఉన్న సమయంలోనే మనోహరబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ తెచ్చానని అన్నారు.వెయ్యి కోట్లతో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తీసుకురావడం జరిగిందన్నారు. కరీంనగర్ లో తిరుమల తిరుపతి దేవస్థానం 50 కోట్లతో నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. కొండగట్టు ఆలయానికి 332 ఎకరాల ఫారెస్టు భూములను అప్పగించడం జరిగిందన్నారు.

బండి సంజయ్ ఎప్పుడు మతం పేరు చెప్పి రాజకీయాలు చేస్తారని...బండి సంజయ్ కి సోయి ఉంటే వేములవాడ, కొండగట్టు ఆలయాలకు ఒక్క రూపాయి కూడా నిధులు ఎందుకు తీసుకురాలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లు ఒక్కటయ్యాయని...ఇప్పటి వరకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ప్రకటన చేయలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని..ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు అమలు చేయడం లేదన్నారు.

యాసంగి పంటకు ?500ల భోనస్ ఇస్తామని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని...రెండు లక్షల రైతు ఋణమాఫీ ఏమైందన్నారు.. రైతులు దళారులకు వరి ధాన్యాన్ని అమ్ముకునే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. బోయినపల్లి లో మినీ స్టేడియం కోరారు గెలిచిన తర్వాత బోయినపల్లి ని దత్తత తీసుకొని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని అన్నారు

**కాంగ్రెస్ వచ్చింది... కరువు తెచ్చింది**
**- మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

ఎద్దు ఏడిసిన ఎవుసం నిలువదు...రైతు ఏడిసిన రాజ్యం నిలువదు...రైతుల కళ్ళలో కన్నీళ్లు కాదు... చిరునవ్వులు చూడాలనే లక్ష్యంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలకు సాగునీళ్లు ఇవ్వడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. రైతులకు రైతుబంధు ద్వారా పది వేలు, రైతు రుణమాఫీ, రైతు భీమా పథకం ద్వార అయిదు లక్షల సాయం చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న పదేళ్ళలో ఒక్క మడి కూడా తడారలేదని అన్నారు...

కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే రాష్ట్రమంతా కరువు వచ్చిందన్నారు.ఇది కాలం తెచ్చిన కరువు కాదని...కాంగ్రెస్ తెచ్చిన కరువని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటుతో కాంగ్రెస్, బీజేపీ లకు గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఈసారి బీజేపీ కి ఓటేస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని...దళిత బహుజనులు బీజేపీ గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సందర్భంగా రసమయి పాటలతో ప్రజలను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ.టూరిజం.కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, పన్యాల భూపతిరెడ్డి, జడ్పీటీసి ఉమకొండయ్యా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొండయ్య,వైస్ ఎంపీపీ నాగయ్య, పార్టీ సీనియర్ నాయకులు నాగి శేఖర్, కొనుకటి లచ్చిరెడ్డి, భాగ్యలత, మాధవ్, మాజి సర్పంచ్ లతశంకర్, రాష్ట్ర నాయకులు ప్రేమ్ సాగర్ రావు, డాక్టర్ అమిత్ కుమార్, తదితరులు ఉన్నారు




## పోస్టల్ బ్యాలట్ దరఖాస్తు గడువు పొడిగింపు

**ఈ నెల 26 వరకు అవకాశం**

వరంగల్ (వాయిస్ టుడే) ఏప్రిల్ 21 : పోస్టల్ బ్యాలట్ దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 26 వరకు గడువును పెంచుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముకేశ్ కుమార్ మీనా నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగులు ఎక్కడ ఉన్నా పని చేసే చోటే ఫాం-12 ఇవ్వవచ్చని తెలిపారు. పోస్టల్ బ్యాలట్ సమర్పణ విషయంలో ఉపాధ్యాయుల్లో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో సీఈఓ ఈ మేరకు శనివారం స్పష్టతనిచ్చారు.



## కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి శంకుస్థాపన చేసిన కే ఎల్ న్ ప్రసాద్

మునగల ఏప్రిల్ 21 ( వాయిస్ టుడే ) మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి కౌండిన్య గౌడ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది కె ఎల్ ఎన్ ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట మహేశ్వర స్వామి ఆశీస్సులు గౌడ ప్రజలందరికీ ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ ,గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అద్వకేట్ ఉయ్యాల నరసయ్య, గోసుల రాజేష్, రిపోర్టర్ ఉయ్యాల నరసయ్య, పెద్ది నాగరాజుగౌడ్, శ్రీకాంత్ గౌడ్, స్థానిక గౌడ సంఘ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులో మాజీ ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కూచన క్రాంతి కుమార్ బి.ఆర్.యస్. నుండి బీజేపీలోకి ఘర్ వాపసీ



వరంగల్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే) దేశ ప్రధాని మోడీ పథకాలకు ఆకర్షితులై తిరిగి వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తూర్పు ఎమ్మెల్యే కంటెస్టడ్ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో బీజేపీ ఓబీసీ మోర్చ జిల్లా మాజీ అధ్యక్షులు, 26వ డివిజన్ కంటెస్టెడ్ అభ్యర్థి కూచన క్రాంతి కుమార్ తో పాటు వడుప్స జిల్లా నాయకులు టి.జ్ఞానేశ్వర్ సింగ్,పవన్ మరియు ప్రైవేట్ టీచర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చిందం.ప్రకాష్, కే శ్రీనివాస్, వంశీ మరియు డివిజన్ నాయకులు వంగరి కేశవ్, సామల శ్రీనివాస్, డాక్టర్ కె. హరి శంకర్, వి.గిరిధర్,ఆడెపు సుధాకర్, దేవులపెల్లి. రాజేందర్, ముల్కసంపత్,శ్రీనివాస్ ,కొర్రుపోజు రాము, వంశీ, నాగరాజు,మహిళ నాయకులు కె.వనమాల,విజయ,కె. హారతి,భారతి మరియు తన అనుచరులు సుమారు 100 మందితో కలిసి కమలం గూటికి చేరారు.

ఈ సందర్భంగా గంట రవి కుమార్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ బిజెపి సీనియర్ నాయకుడు కీర్తిశేషులు కూచన సంతోష్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు ఆ తర్వాత రాజకీయంగా మాట్లాడుతూ దేశ సంక్షేమం, అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ప్రధాని మోడీ తోనే దేశ రక్షణ సాధ్యమని ప్రజలు, ముఖ్యంగా యువత నమ్ముతున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేయాలని, వరంగల్ స్తానం నుంచి అరూరి రమేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీజేపీ 400 సీట్లలో విజయం సాధిస్తుందని, దేశ ప్రధాని మోడీ మళ్లీ మూడోసారి ప్రధాని కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ లో చేరిన అనంతరం బిజెపి మాజీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు, 26వ డివిజన్ కంటెస్టెడ్ అభ్యర్థి కూచన క్రాంతి కుమార్ మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పది సంవత్సరాల పాలనలో భారత్ సర్వతో ముఖ అభివృద్ధిని సాధిస్తూ, ప్రపంచంలోనే భారత్ ను విశ్వ గురువుగా నిలుపుతున్నటువంటి తీరును, భాజపా ప్రభుత్వ సంక్షేమ పథకాలను బూతు స్థాయిలో ప్రతీ ఒక్కరికి చేరవేసే విధంగా పనిచేసి, 26వ డివిజన్ మరియు వరంగల్ తూర్పు నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీని మరింత పటిష్ఠ పరిచేందుకు తన వంతు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలపడం జరిగింది. ఈ చేరికల కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా నాయకులు వన్నాల వెంకటరమణ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, ఉపాధ్యక్షులు గోకే వెంకటేష్, బీజేవైఎం అధ్యక్షులు భరత్ వీర్ మరియు స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పారువేట సేవలో సీతారామచంద్రస్వామి



వరంగల్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ): గ్రేటర్ వరంగల్ రంగసాయిపేట లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి స్వామివారిని అశ్వవాహన పల్లకిపై పారువేట సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు పురవీధులలో స్వామివారికి మంగళహారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు ఆలయ ఫౌండ్రీ ట్రస్టీ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నర్సింహ శాస్త్రి రామకృష్ణ శాస్త్రి కేడల పద్మ జనార్ధన్, వద్దిరాజు రంగారావు, శ్యాంసుందర్రావు, లక్ష్మీకాంతరావు తోపాటు కొడిపాక మార్కండేయ ఉత్సవ నిర్వాహక కమిటీ బాధ్యులు బోలుగోడు అనిల్, విలాసాగరం శ్రీనివాస్, పాలకుర్తి రవళి,సుమన్,శిరీష్, శంకేసి అనిల్, సరిత,సుదర్శన్, సోమ అనిల్, మనోహర్, కోడిపాక రమాదేవి, ప్రశాంత్ సుజాత,వేణు,తదితరులు పాల్గొన్నారు.




## రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలి

తొర్రూరు, ఏప్రిల్ 21 వాయిస్ టుడే : మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 24 న హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి తో కలిసి సోమ రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన 100రోజులలోనే ఇచ్చిన 6గ్యారంటీలలో 5గ్యారంటీ లను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని, కేంద్రంలో 10ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు చేసింది శూన్యం అని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దొంగరి శంకర్, కల్లూరి కుశాల్, బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, మనోహర్, రాంబాబు, జలకం నవీన్,రమేష్,గుంజి నరసింహులు, పులా నాయక్, దేవుడు, రమేష్, మహేశ్వరి, అనిత, రాణి తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ ఎంఎల్ ఆవిర్భావాన్ని ఘనంగా నిర్వహించాలి

తొర్రూరు, ఏప్రిల్ 21, వాయిస్ టుడే : భారత విప్లవద్యమాన్ని మలుపు తిప్పిన సిపిఐ (ఎంఎల్) ఏర్పడి 55 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఏప్రిల్ 22న గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంద) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆదివారం తొర్రూర్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రివిజనిజం,నయా రివిజనిజాలను తిరస్కరిస్తూ భారత విప్లవద్యమాన్ని ప్రజాయుద్ధ పందాలు అభివృద్ధి చేయడానికి మార్క్స మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ ఏర్పడిందని అన్నారు. 75 సంవత్సరాల నుండి దేశాన్ని పరిపాలిస్తున్న పాలకవర్గ పార్టీలు ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. పేదరికం,నిరుద్యోగం,వలసలు ఆకలి చావులు, కులకర్షణలు మత ఉన్మాదం రాజ్యం ఏలుళతున్నాయని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా అమ్మివేసి ప్రజల జీవించే హక్కును కాల రాస్తున్నారని ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు జైలునిర్బంధాలతో రాజ్యమేలుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచి ఇతర పార్టీలను విమర్శించడం వరకే పరిమితం అవుతున్నారని అన్నారు.త్రాగు నీరు త్రాగు నీరు, ఉపాధి హామీ కూలీల సమస్యలు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్నాయని వీటన్నింటిపై పాలకులు దృష్టి పెట్టకపోతే పోరాటం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్, పెద్ద వంగర, దంతాలపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి చింతా నవీన్, మండల నాయకులు గుగులోతు పూల్ సింగ్ , వెంకటయ్య, యాకయ్య, బిక్షం అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి జరిగిన 17 రోజులకే నవ వధువు ఆత్మహత్య




(వాయిస్ టుడే) ఏప్రిల్ 21 పెళ్లి జరిగిన 17 రోజులకే నవ వధువు ఆత్మహత్య చేసుకుంది. నవవధువు సూసైడ్ చేసుకున్న ఘటన ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలంలోని ముత్తారంలో జరిగింది. పోలీసులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన శశికళకు భద్రాద్రి జిల్లా చర్ల మండలానికి చెందిన వినోద్ కు ఈనెల 4న వివహం జరిగింది. అత్తవారి ఇంటి నుండి 4 రోజులు కిందటే పుట్టింటికి వచ్చింది. మెట్టినింటికి వెళ్లేందుకు ఆమె అయిష్టత చూపడంతో తల్లిదండ్రులు మందలించారు. మనస్తాపం చెంది ఇంట్లోని పురుగు మందు ఆదివారం మృతి చెందింది.

వాయిస్ టుడే

హైదరాబాద్
సోమవారం, 22 ఏప్రిల్ 2024

## ఎండలతో జాగ్రత్త..

### కీలక సూచనలు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం



వరంగల్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే) తాజాగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ప్రజలకు కీలక సూచనలు చేసింది. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని రకాల సూచనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఆహారం, వంటగదికి సంబంధించి ఈ చిట్కాలను తూచా తప్పకుండా పాటించండి అని పేర్కొన్నారు.

ఎండలు దండికొడుతున్నాయి. తెలంగాణలో వర్షం కారణంగా ఒక రోజు వాతావరణం చల్లబడ్డా మళ్లీ భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 10 గంటలకే అడుగు బయటపెట్టలేని పరిస్థితి నెలకొంది. మే నెలలో ఎండ ప్రతాపం మరింత ఎక్కువగా ఉండడం ఖాయమని వాతావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎండల నుంచి జాగ్రత్తగా ఉండడానికి పలు చిట్కాలు పాటించాలని చెబుతున్నారు. ఇందులో భాగంగానే తాజాగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ప్రజలకు కీలక సూచనలు చేసింది. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని రకాల సూచనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ఆహారం, వంటగదికి సంబంధించి ఈ చిట్కాలను తూచా తప్పకుండా పాటించండి అని పేర్కొన్నారు.

– ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో వంట చేయకూడదని చెబుతున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో విపరీతమైన వేడి ఉంటుంది. ఈ సమయంలో వంట గదిలో వేడితో పాటు, ఎండ వేడి కారణంగా త్వరగా డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో మధ్యాహ్నం వంట చేయకుండా ఉండడమే బెటర్ అని చెబుతున్నారు.

– ఇక వంట గదిలో ఉన్న డోర్లు, కిటికీలకే పూర్తిగా తెరిచి ఉంచాలి. ఒకవేళ కిచెన్‌లో ఎగ్జాస్టర్ ఫ్యాన్ ఉంటే ఆన్ చేసుకోవాలి. లోపలి గాలి బయటకు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఆహారం విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఎండకారణంగా శరీరంలో నీటిశాతం తగ్గుతుంది. ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకుంటే జీర్ణం కావడానికి ఎక్కువ నీరు అవసరపడుతుంది. దీంతో సమ్మర్‌లో ప్రోటీన్ ఎక్కువగా ఉన్న ఫుడ్ తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తలెత్తే అవకాశం పెరుగుతుంది. ఇక సమ్మర్‌లో కాఫీ, టీ, ఆల్కహాల్‌కు వీలైనంత దూరంగా ఉంటేనే మంచిదని నిపుణులు చెబుతున్నారు. వీటివల్ల శరీరంలో డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరిస్తున్నారు.




## సోషల్ మీడియా మాధ్యమాలను వినియోగించుకోవాలి

### నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ 21 ఏప్రిల్ వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణా రాష్ట్రంలో మే 13 న జరిగే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, హన్మకొండ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ స్థాయి సోషల్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇల్లు. 500ర్ రూపాయలకే కే గ్యాస్ సిలిండర్ మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణమైన ఆరోగ్యశ్రీ రూపాయలు 10 లక్షల పెంపు పథకం ఏదైనా కాంగ్రెస్ హామీ ప్రజలకు గ్యారెంటీ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య విజయమే లక్ష్యంగా వారిని భారీ మెజారిటీతో గెలిపించాలని మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని తెలియజేశారు. ప్రజా సర్కారును మరో మారు దీవించి మీ అమూల్యమైన ఓటుతో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని అన్నారు.

టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి నవీన్ పెట్టేం మాట్లాడుతూ కార్యకర్తలందరూ ఇప్పుడి నుండే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉంది. ఇప్పుడి నుండే సోషల్ మీడియా డివిజన్ కమిటీలు, డివిజన్ అనుబంధ సంఘాల కమిటీలతో సన్నద్ధంగా ఉండాలి. తెలంగాణా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అలాంటి కాంగ్రెస్ పార్టీకి మనం పూర్వ వైభవం తీవాలంటే ఈ సారి మనం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలి.వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమ శక్తి మేరకు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. యువ న్యాయం, రైతు న్యాయం, నారి న్యాయం, శ్రామిక న్యాయం మరియు సమన్యాయం, ప్రచార కమిటీ, సోషల్ మీడియా, మీడియా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యా మాట్లాడుతూ నన్ను మనస్ఫూర్తిగా ఆహ్వానించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు పార్టీలో ప్రతీ ఒక్కరి నుండి వచ్చే సహకారం ఇప్పుడు, ఎప్పుడు ఇలాగే ఉండాలి. దళితులు, మైనారిటీ ఓట్లను మనకు అనుకూలంగా మలచుకోవాలి. దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉంటారు. మ్యానిఫెస్టో లోని 5న్యాయ సూత్రాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్ళాలి. మహిళా న్యాయంలో భాగంగా కేంద్ర ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం, సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు మహిళలకు అందించటంబీ మహిళా ఉద్యోగులకు హాస్టల్స్ సంఖ్య రెట్టింపుబీ మహిళా హక్కుల సాధన, మహిళల అభివృద్ధి, సాధికారత, చైతన్యం పెంపునకు మేనిఫెస్టో ప్రాధాన్యత ఇచ్చింది. ఈ అంశాలను ఎప్పట్టికప్పుడు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలి. మీ అందరి సహకారంతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జెండా ఊపి ప్రారంభించారు.





# ఎంపి ఎన్నికల తదుపరి బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు ఖాయం

### లోక సభ ఎన్నికల ఇంఛార్జ్ పరకాల ఎంఎల్ఎ రేవూరి ప్రకాష్ రెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 21 వాయిస్ టూడే: రాబోయే లోక్ సభ ఎన్నికల ను పురస్కరించు కొని పట్టణ కేంద్రం లోని స్థానిక కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం లో ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ–రాజేందర్ రెడ్డి ఆధ్వర్యం లో శనివారం నియోజక వర్గ ముఖ్య కార్య కర్తల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథి గా కాంగ్రెస్ వరంగల్ లోక సభ ఎన్నికల ఇంచార్జ్ పరకాల ఎంఎల్ఎ రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధి లో ఏడు నియోజక వర్గాల లో అన్ని బూత్ కమిటీల ను వేయడం జరిగిందన్నారు.తెలంగాణ సెంటిమెంట్,తో అధికారం లోకి వచ్చిన మాజీ,సిఎం కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీ ని,బిఆర్ఎస్ పార్టీ గా మార్చి వాస్తు దోషం వల్ల నే ఓటమి పాలయ్య మని చెప్పు కోవడం కాదు గుణం మంచిది కాకనే ఓటమి పాలయ్యామని ఒప్పు కోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకుల కు హితవు పలికారు.అంతే కాకుండ లిక్కర్ కేసు,ఫోన్ టాపింగ్ కేసుల ఊబి లో చిక్కు కొని,ఓటమి డిప్రెషన్ లో పడి కాంగ్రెస్ పార్టీ పై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ కల్ల బొల్లి మాటల ను ప్రజలెవరు నమ్మేస్థితి లో లేరని,ఎంపి ఎలక్షన్ ల అనంతరం బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయమని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు రైతుల ఆత్మహత్యలు జరిగితే,రైతుల వద్ద కు వెళ్లి ఏనాడైన ఎవరినైన పరామర్శించారా,నష్ట పోయిన రైతుల కు నష్ట పరిహారం అందించారా అని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ను రేవూరి ప్రశ్నించారు.ఖమ్మం లో గిట్టు బాటు ధర కోసం రైతులు ధర్నా చేస్తుంటే బేడీ లు వేసి జైళ్ళ లో పెట్టించినది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు.అంతే కాకుండ బిజెపి వల్ల తెలంగాణకు ఒరిగింది ఏమీ లేదని,రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి మీద,కేంద్ర ప్రభుత్వం ఏనాడు దృష్టి పెట్ట లేదని అన్నారు.రెండు లక్షల కోట్ల పనులు చేసి 10 లక్షల కోట్ల పనులు చేశామని చెప్పు కోవడం,అసత్య ఆరోపణల ని వారు అన్నారు.రైతు వ్యవస్థ ను కార్పొరేట్ సంస్థల అధిపతులైన అదానీ,అంబానీ లా గుప్పెటి లో పెట్టేందుకు బిజెపి కుట్రలు చేస్తుందని,స్విస్ బ్యాంకు లో ఉన్న నల్ల ధనం భారత్ కు తెస్తామని,ఎందుకు తేలేదని అన్నారు.జన్ ధన్ ఖాతాల లో 15 వెయ్యిల రూపాయలు వేస్తామని ఇంత వరకు ఎందుకు వేయ లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన అనతి కాలం లో ఆరు గ్యారెంటీ ల పథకాల లో కొన్ని పథకాల ను అమలు చేసామని,మిగిలి ఉన్న పథకాల ను కూడ త్వర లోనే అమలు చేస్తామని వారు అన్నారు.ఏక కాలం లో రెండు లక్షల ఋణమాఫీ ని ఆగస్టు నెల లో అమలు చేసేందుకు బ్యాంకుల నుండి ప్రతిపాదన లు తెప్పించు కుంటున్నామని రైతులెవరు అధైర్య పడ వద్దని రాబోయే రోజులు మనవేనని 14 లోక సభ సీట్లు గెలవ బోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ ప్రధాని కాగానే రైతుల కు చట్ట బద్ధత,గిట్టు బాటు ధర కల్పిస్తామని,60 రోజుల లో ఇన్సూరెన్స్ అందిస్తామని, నిరుద్యోగ భృతి,ఉద్యోగ కల్పన అందిస్తామని అన్నారు.నియోజక వర్గ ప్రజలు హనుమాండ్ల యశస్వినిరెడ్డి ని గెలిపించి చరిత్ర సృష్టించారని అన్నారు.లోక సభ ఎన్నికల లో కూడ మన అభ్యర్థి కడియం కావ్యను గెలిపించి మరో సారి చరిత్ర సృష్టించి సోనియమ్మ కు బహుమతి గా ఇవ్వాలని కార్య కర్తల ను కోరారు.అనంతరం యశస్విని రెడ్డి మాట్లాడుతూ.,దళిత ముఖ్యమంత్రి ని చేస్తామని మాజీ సిఎం కెసిఆర్ చేయ కుండ మోసం చేశారని ఓటమి డిప్రెషన్ లో ఉండి ప్రజలను మభ్యపెడుతున్నారని వారన్నారు.పది సంవత్సరాల లో చేసింది ఏమిటో చెప్పు కోలేని పరిస్థితి వారిదని కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి నాలుగు నెల లు కాలేదు. ఇది చేయలేదు,అది చేయ లేదు అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేయడం దిగ జారుడు తనమేనని అన్నారు.రాహుల్ గాంధీ ని ప్రధానిని చేసే బాధ్యత మనందరి పై ఉందని అన్నారు.కడియం కావ్య ఫౌండేషన్ ద్వార డా.గా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని అందుకు మేము భారీ మెజార్టీ తో గెలిపిస్తామని ఈ నియోజక వర్గ అభివృద్ధి కి ఫండ్స్ ఇవ్వాలని కడియం కావ్య ను కోరినట్లు తెలిపారు. అనంతరం ఎంఎల్ఎ, యశస్వినిరెడ్డి, ఇంఛార్జ్, ఝాన్సీ–రాజేందర్ రెడ్డి రేవూరి ప్రకాష్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూర్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మాజీ ఎంపిపి సభ్యులు,ముత్తినేని సోమేశ్వరరావు, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, కొడకండ్ల మండల ఇంచార్జ్ గంజి ప్రసాదరెడ్డి, కాందాడి అశోక్ రెడ్డి, కాందాడి అచ్చిరెడ్డి, పెదగాని సోమయ్యగౌడ్,తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్ మెంట్ డైరెక్టర్,ఎల్.వెంకటనారాయణగౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,తదితరులు,పాల్గొన్నారు.

## అక్రమ నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### – సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ) మునగాల మండలం నరసింహపురం గ్రామంలో అర్ధరాత్రి సమయంలో అక్రమంగా గ్రామపంచాయతీ పైపుకు నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి నీటి వ్యాపారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో ఇటీవల కాలంలో నీటి ఎద్దడి ఉన్న కారణంగా గ్రామపంచాయతీ ఓవర్ హెడ్ ట్యాంకు వెళ్లే మెయిన్ పైప్ కు ఏర్పాటు చేసిన అక్రమ కలెక్షన్ ను గతంలో తొలగించిన మళ్లీ అక్రమంగా అర్ధరాత్రి వేళ నల్ల కలెక్షన్ ను ఏర్పాటు చేసి ఏదేచ్ఛగా నీటి వ్యాపారం చేసుకుంటూ గ్రామంలో నీటి సమస్యకు కారణమవుతూ ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని, గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ బోరుకు మోటార్ బిల్లును గ్రామపంచాయతీని చెల్లిస్తూ ఓ స్వచ్ఛంద సంస్థ ఉచితంగా ఇచ్చిన వాటర్ ప్లాంట్ ను తక్కువ ధరకే నాణ్యమైన తాగునీటిని మూడు రూపాయలకే అందిస్తున్న ప్రస్తుతం దాని రేటును ఆరు రూపాయలకు పెంచారు అయినను గ్రామపంచాయతీ లక్షల రూపాయల కరెంటు బిల్లు భరిస్తుంది ఇలా అక్రమంగా నీటితో వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



మునగాల ఏప్రిల్ 21 (వాయిస్ టుడే) మునగాల మండలంలోని కలకోవ గ్రామంలో రామాలయంలో నూతనంగా ఏర్పరిచిన సీతారామచంద్రస్వామి హనుమాన్ జీవద్వజ సంభాశిఖర గణపతి సుబ్రహ్మణ్యస్వామి ద్వారపాలక విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే నల్లమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి. అనంతరం రామాలయంలోని నూతన విగ్రహాలను దర్శించుకున్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య మోతి మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మండల అధికార ప్రతినిధి వేనపల్లి వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి విజయ్, ఆలయ చైర్మన్ జూకూరు అంజయ్య, గ్రామ సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు, ఎంపీటీసీ ఘర్నాభవాని నరసింహారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస శంకర్ దొంగరి అప్పారావు సిద్దుల మోహన్రావు జూకుంట నిరంజన్ పనస సింహాద్రి కుడుముల వీరయ్య కుడుముల వెంకటేశ్వర్లు చిర్ర శ్రీను ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు రైల్వే శాఖ కీలక నిర్ణయం

వరంగల్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ) రైలు ప్రమాదాల నివారణకు భారతీయ రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రమాదాలను నివారించడంతో పాటు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించే విధంగా సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టింది. విమానంలో మాదిరిగా రైల్ లోనూ బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఒకవేళ ప్రమాదం జరిగితే.. అసలు ఆ ప్రమాదానికి కారణం ఏంటి ? ప్రమాదం జరిగినప్పుడు అసలేం జరిగింది ? అనే ఖచ్చితమైన సమాచారం తెలుసుకునేందుకు రైళ్లలో క్రూ వాయిస్ వీడియో రికార్డింగ్ సిస్టమ్ (సీవీవీఆర్ఎస్) ను ఏర్పాటు చేయనున్నట్లు ఇండియన్ రైల్వేస్ ప్రకటించింది. త్వరలోనే రైల్ ఇంజిన్లలో ఈ బ్లాక్ బాక్స్ లను ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ అధికారులు తెలిపారు.




### బ్లాక్ బాక్స్ ను రైళ్లలో పెడితే ఉపయోగం ఏంటి?

ఇటీవలి కాలంలో రైలు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ముఖ్యంగా గత కొన్ని నెలల క్రితం ఒడిశాలో జరిగిన ఘోర రైలు ప్రమాదం యావత్ దేశాన్ని కుదిపేసింది. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర రైల్వే శాఖ రైళ్లలో బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే రైల్ ఇంజిన్‌లో బ్లాక్ బాక్స్ అమర్చడం వలన ప్రమాదానికి ముందు జరిగే పొరపాట్లు, రైలు ప్రయాణించే మార్గానికి సంబంధించిన లోపాలపై ఎప్పటికప్పుడు లోకో పైలట్ ను అలర్ట్ చేస్తుంది. తద్వారా ప్రమాదాలు తగ్గడం, ప్రయాణికుల భద్రతకు ముప్పు లేకుండా ఉంటుంది. అయితే బ్లాక్ బాక్స్ అమర్చే అంశంపై ప్రస్తుతానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు రైల్వే అధికారులు. త్వరలోనే దీనిని రైళ్లలో ఏర్పాటు చేస్తామంటున్నారు.

### అసలేంటీ బ్లాక్ బాక్స్ ?

విమానాల్లో ఈ బ్లాక్ బాక్స్ ఉంటుంది. విమాన ప్రమాదాలు జరిగినప్పుడు ముఖ్యంగా ఈ బ్లాక్ బాక్స్ గురించే చర్చ జరుగుతుంది. ఈ బ్లాక్ బాక్స్ ద్వారా అసలేం జరిగిందో తెలిసిపోతుంది. అందుకే ఈ విధానాన్ని రైళ్లలో కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే, విమానంలో ఉన్న బ్లాక్ బాక్స్ ను అప్‌గ్రేడ్ చేసి రైళ్లలో ఏర్పాటు చేస్తామంటున్నారు అధికారులు. ఈ బ్లాక్ బాక్స్.. లోకో పైలట్‌ల మాటలు, రైలు కార్యకలాపాల వీడియో, ఆడియో రికార్డ్ చేస్తుంది. రైలు గమనాన్ని నిశితంగా పరిశీలిస్తుంది. వేగం, బ్రేక్స్, ఇంజిన్ స్థితి సహా కీలక అంశాలను అబ్జర్వ్ చేస్తుంది. ఈ కారణంగా బ్లాక్ బాక్స్‌లను రైళ్లలో ఏర్పాటు చేస్తే ప్రమాదాలు దాదాపుగా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు.

### సీసీ కెమెరాలు కూడా..

బ్లాక్ బాక్స్‌తో పాటు.. రైళ్లలో సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రతి రైల్ ఇంజిన్ లో 4 డిజిటల్ కెమెరాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కెమెరాల్లో రెండు కెమెరాలు ట్రైన్ లోకో పైలట్స్ కదలికలను ఫోకస్ చేస్తే.. మరొకటి ఇంజిన్ బయట ట్రాక్ కు ఎదురుగా ఉండి, ట్రాక్ ను ఫోకస్ చేస్తుంది. నాలుగో కెమెరాను ఇంజిన పైభాగంలో ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నార్త్ ఈస్టర్న్ రైల్వే ఇంజిన్ లలో ఈ బ్లాక్ బాక్స్ ను ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇప్పటికే ఎనిమిది ఇంజిన్లలో ఈ బ్లాక్ బాక్స్ ఏర్పాటు చేశామని.. త్వరలోనే మరిన్ని రైల్వే ఇంజిన్లకు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



మునగాల ఏప్రిల్ 21 (వాయిస్ టుడే ) మునగాల మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో నేడు సాయంత్రం నాలుగు గంటలకు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కలదు అని మండల అధ్యక్షులు తొగరు రమేష్ తెలిపారు ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే గొల్ల మల్లయ్య యాదవ్ పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త కటికం సత్యయ గౌడ్ విచ్చేయుచున్నారని, కావున ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు ఎంపీటీసీలు, సింగిల్విండో చైర్మన్లు, డైరెక్టర్లు మాజీ సర్పంచులు ,పార్టీ సీనియర్ నాయకులు వివిధ హోదాలలో ఉన్న పెద్దలందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన అన్నారు.

## షాద్ నగర్ బైపాస్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### అక్కడిక్కడే యువకుడు మృతి

వాయిస్ టుడే/ షాద్ నగర్/ఏప్రిల్ 21: నందిగామ మండల కేంద్రానికి చెందిన గోవు మల్లేష్ షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్లేష్ తన ద్విచక్ర వాహనంపై కేశంపేట బైపాస్ రోడ్డు దాటుతుండగా అకస్మాత్తుగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం, మల్లేష్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో మల్లేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. అతని శరీరం రెండు భాగాలుగావిడిపోయింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నాట్లు సమాచారం..

## పాత్రికేయులకు ఎలాంటి ఆసౌకర్యం కల్పించను

### సోషల్ మీడియా ద్వారా బిజెపి కన్వీనర్ మదన్మోహన్ వెల్లడి



రాయికల్ :ఎప్రిల్ 21(వాయిస్ టుడే) రాయికల్ పాత్రికేయ మిత్రులకు నమస్కారలు. నిన్న రాయికల్ లో జరిగిన భారతీయ జనతా పార్టీ సమావేశంలో నేను పాత్రికేయ మిత్రులను ఉద్దేశించి అవమానించే పరంగా మాట్లాడానని కొన్ని వార్తలు చూడడం జరిగింది,కానీ నేను నిన్న వేదిక పైనుండి పాత్రికేయ మిత్రులను ఉద్దేశించి ఎలాంటి వాఖ్య కూడా చేయలేదు అని, భారతీయ జనతా పార్టీ ఎదుగుదలలో పాత్రికేయుల పాత్ర ఎంత ముఖ్యమో నాకు బాగా తెలుసు,ముఖ్యంగా రాయికల్ లో వృత్తి పట్ల పాత్రికేయుల నిబద్దత, సమస్యలన్నీ వెలికి తీయడంలో వారి పాత్ర నాకు తెలియనిది కాదు అని బిజెపి జగిత్యాల నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్ అన్నారు.సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు సరైనవి కావని భావిస్తూ,సోషల్ మీడియా ద్వారా మీకు విజ్ఞప్తి చేస్తున్నానని,భవిష్యత్తులో కూడా నా నుండి పాత్రికేయులకు ఎలాంటి అసౌకర్యం కలగదని నేను హామీ ఇస్తున్నాను అని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్ మోహన్ సోషల్ మీడియా ద్వారా పాత్రికేయులను కోరారు.

## పురుగుల మందు తాగి.. చికిత్స పొందుతూ యువకుడు మృతి



వాయిస్ టుడే, డోర్నకల్ : పురుగుల మందు తాగి ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన తేజావత్ తరుణ్ (22) మృతి చెందాడని తెలిపారు. తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదువుకోవాలని కోరిన వారి మాట వినకుండా మద్యానికి బానిసై మద్యం మత్తులో మునిగి పోయి ఈ నెల 15న పురుగుల మందు తాగి వాల్య తండా రోడ్డు పక్కన పడి ఉండగా.ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పిజేప రాష్ట్ర అధ్యక్షులు వైవి



కోదాడ ,ఏప్రిల్ 21. (వాయిస్ టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా ,కోదాడ పట్నంలోని కాశీనాదం నాగరత్నం ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన నాయుని ధనమ్మ బోస్ ల పెద్ద కుమారుడైన,నాయిని శ్యాంప్రసాద్ శ్రీదేవి ల ఏకైక కుమార్తె సఫల ,సందీప్ కుమార్ల వివాహ వేడుకలు వేద పండితులు, పురోహితుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నడిగూడెం మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి, మాజీ సీఈవో పొన్నం ఏసయ్య , వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలవాల రామారావు , సిపిఎం నాయకులు ఏనుగుల మోహన్ రావు ,వీరబాబు వెంకటేశ్వరరావు, ఆదర్శ రైతు సంఘం జిల్లా నాయకులు మారిశెట్టి నరసింహారావు, తిప్పిరెడ్డి వెంకట్రాంరెడ్డి, రైతు సంఘం నాయకులు కృష్ణ సాగరపు ,వీరబాబు , పవన్ , సురేష్ ,వాసు బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించి , అక్షింతలు వేసి దీవించారు.

## మృతుడి కుటుంబానికి బాల్యమిత్రుల చేయుత



వాయిస్ టుడే/ జగదేవపూర్ మండల్/ ఏప్రిల్ 21 సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన మాడమైన కరుణాకర్ చిన్న నాటి బాల్య మిత్రుడు మరణించిన విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు మాడామైన కర్ణాకర్ కుటుంబాన్ని పరామర్శించి కి 12500 రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. కుటుంబనికి ఎప్పటికి అన్నివేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇందులో కరుణాకర్ స్నేహితులు మహేందర్, కనకయ్య, బత్తిని ఎల్లాగౌడ్, సత్తయ్య, నరేందర్, డా.నాగరాజు, కమ్మరి బాలకిషన్,ఎల్లేష్, జానకిరాములు, వెంకటయ్య. శ్రీకాంత్, బ్రహ్మం, సుదర్శన్, రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొమరవెల్లి మల్లన్న స్వామికి విరాళం అందజేసిన ఇనకొండ చంద్రారెడ్డి



వాయిస్ టుడే/ సిద్దిపేట జిల్లా/ ఏప్రిల్ 21: కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయానికి ఒక లక్ష నూట పదహారు రూపాయల విరాళం అందజేసిన ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి ఆదివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి తో కలిసి కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఇనకొండ చంద్రారెడ్డి మనుమడు భవిక్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మల్లన్న ఆలయానికి 1,0116 రూపాయలు విరాళం అందజేసిన ఇనకొండ చంద్రారెడ్డి. ఈ సందర్భంగా మ్యాకల కనకయ్య మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని హైదారాబాద్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ఇనకొండ చంద్రారెడ్డి ఎన్నో దేవాలయాలకు విరాళాలు అందజేస్తారని అందులో భాగంగా వారి మనుమడు భవిక్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మల్లన్న ఆలయానికి విరాళం అందజేయడం జరిగిందని వారితో పాటు మల్లన్న స్వామి ని దర్శించుకోవడం సంతోషంగా ఉందని దేవదేవుల్ల అనుగ్రహంతో ఇనకొండ చంద్రారెడ్డి కుటుంబం నిండు నూరేళ్లు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.



## పంజా మధు ఆధ్వర్యంలో యువ చౌపాల్ కార్యక్రమం

### మార్కూక్ మండల బీజేవైఎం మండల అధ్యక్షులు

వాయిస్ టుడే/ మర్కుక్/ ఏప్రిల్ 21 మార్కూక్ మండల బీజేవైఎం మండల అధ్యక్షులు పంజా మధు ఆధ్వర్యంలో యువ చౌపాల్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని యువత నూతన ఓటర్లతో భారతీయ జనతా పార్టీ పథకాలను వివరిస్తూ నరేంద్ర మోడీ దేశ అభివృద్ధిని ఎలా ముందుకు తీసుకు వెళ్ళాడు యువతతో తెలుపుతూ జరగబోయే ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లను ఏ విధంగా చేసుకోవాలో యువతకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల జనరల్ సెక్రెటరీ రాజేందర్ సింగ్ బీజేవైఎం ఉపాధ్యక్షులు పాపోల్ల కొండల్. తత్తారి రవికుమార్,బీజేవైఎం జనరల్ సెక్రెటరీ కొండ బాలకృష్ణ. స్వామి గౌడ్. కానమైన రమేష్. కశరమైన మహేష్. చింతకాయల నాగరాజు. మహేందర్. సీర బోయిన రాజు యాదవ్,సంతోష్ కుమార్ ,క్రాంతి కుమార్, అశోక్, మైసిగరీ బాలకృష్ణ, సంతోష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,సాయినాథ్,ప్రవీణ్, సాకేత్, వెంకటేష్,స్వామి, కరుణాకర్, మహేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాగ్ హయత్ నగర్ మాదిగ సంఘం అధ్యక్షుడుగా చింతపట్ల బాబురావు

### జాయింట్ సెక్రటరీ గా పారంద సాయి

ఎల్ బి నగర్ ఏప్రిల్ 21(వాయిస్ టుడే) హయత్ నగర్ లోని బృందావన్ కాలనీ రోడ్ నెంబర్ 4 పోచమ్మ దేవాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని బాగ్ హయత్ నగర్ ఏరియా కు సంబంధించిన మాదిగ సంఘం నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా చింతపట్ల బాబురావు,ప్రధాన కార్యదర్శి క్యాదాస్ సుధాకర్,జాయింట్ సెక్రెటరీ పారంద సాయి ఉపాధ్యక్షులుగా బట్టిల మహేందర్, సుంచు కుమార్, పారంద దశరథ్,సుక్క వెంకటేష్, క్యాదాస్ జగన్ మోహన్,ఎర్ర ప్రేమ, పారంద అరవింద్, కోశాధికారిఎర్ర మహేందర్ ఉప్ప కోశాధికారి పారంద యాదగిరి, ఆర్గనైజర్ లు గా పారంద యాదగిరి (చిన్న), మేడి హరీష్,క్యాదాస్ సతీష్, గడ్డం అర్జున్, బొజ్జ బాబు, పారంద భరత్,చింతపట్ల కిషన్ బాబు,ఎర్ర హరి కృష్ణ సాంస్కృతిక కార్యదర్శులుగా క్యాదాస్ శ్రీను,పారంద రమేష్ (చిన్న),మేడి నరేష్,ఎర్ర శ్రీను, క్యాదాస్ జగదీష్,బట్టీల కుమార్, మేడి మహేష్,మేడి జజ్జ ఎగ్జిక్యూటివ్ నెంబర్ లని ఇతర సభ్యులను ఈ కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బాబురావు, జాయింట్ సెక్రటరీ పారంద సాయి లు మాట్లాడుతూ అణగారిన వర్గాలుగా ఉన్న మాదిగ కులానికి చెందిన వారందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి ఐక్యతగా ముందుకు వెళ్ళుటకు ఈ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. అదేవిధంగా ఒక హయత్ నగర్ లో కాకుండా ఇతర ప్రాంతాల వారికి ఆదర్శవంతంగా నిలిచేందుకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా వివరించారు.

## బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం

### గ్రామ బూత్ అధ్యక్షులు బొక్కల నర్సింలు



వాయిస్ టుడే/ తీగుల్ /ఏప్రిల్ 21బీ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలుపు ఖాయం అని తీగుల్ గ్రామ బూత్ అధ్యక్షులు బొక్కల నర్సింలు అన్నారు గ్రామంలోని 278 బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ముచ్చటగా మూడోసారి బీజేపీ గెలవడం అధికారం లోకి రావడం ఖాయం అని ఈ సారి 400 సీట్లతో బీజేపీ అఖండ విజయం తధ్యమని మెదక్ ఎంపీ సీటును ప్రధాని మోడీ కి బహుమతిగా ఇస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు బీడ పర్వతాలు మండల కార్యదర్శి కొట్టాల మల్లేష్ బిజెవైఎం మండల ఉపాధ్యక్షులు పనుకంటి కరుణాకర్ రెడ్డి బూత్ అధ్యక్షులు కయ్యం ఉపేందర్ రెడ్డి ఉద్ధమర్రి రాజు నాయకులు బొక్కల కనుకయ్య బునారి నరేందర్ బాల్ రెడ్డి యువకులు బొక్కల భాను దయ్యాల దయాకర్ పెంటల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## చీకట్లో అంత్యక్రియలు

### ఆఖరి మజిలీలో అన్ని అవస్థలే



రాయికల్:ఎప్రిల్21(వాయిన్ టుడే) రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల స్మశాన వాటికలో కనీసం శవా కాననం చేయడానికి రాత్రి వేళలో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో వాహనాల మరియు సెల్ ఫోన్ లైట్ల సహకారంతో అంతిమ సంస్కారాలు నిర్వహించే దుస్థితి దాపురించింది నిధులు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు కేటాయించిన వాటిని సదురు గుత్తేదారు స్వాహా చేసారని గ్రామస్తులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్మశాన వాటికలో తగు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి చల్ల వంశీచంద్ర రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఏప్రిల్ 21: నవాబు పేట్ మండలం పరిధిలో ఉన్న ఫతేపూర్ మైసమ్మ ఆలయాన్ని దర్శించుకుని ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన చల్లా వంశీచందర్ రెడ్డి , మరియు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పురస్కరించుకొని ఆదివారం మండలంలోని ఫతేపూర్ మైసమ్మ తల్లిని ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీచంథ్ రెడ్డి , జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి కలిసి జెండా ఊపి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలు సందర్శిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకా వివరిస్తూ గ్రామ గ్రామాలు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తారని ప్రజలు నా పై నమ్మకం ఉంచి తమ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని ప్రజలను కోరారు.

## కొత్త, చెత్త నాయకులు పాత బిచ్చగాళ్ళు తమపై తీవ్ర విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు

### భాజపా పార్టీ ముఖ్య నాయకుడు గుగులోత్ తిరుపతి నాయక్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో భాజపా పార్టీ ముఖ్య నాయకుడు గుగులోత్ తిరుపతి నాయక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలి దశ ఉద్యమం నుండి నేటి బంగారు తెలంగాణ సాధనలో ప్రముఖ భాగస్వాములైన గిరిజన, లంబాడి బిడ్డలకు ప్రత్యేకమైన గుర్తింపు మర్యాద రాష్ట్రవ్యాప్తంగా అదేవిధంగా దేశవ్యాప్తంగా ఉండదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలోని కొందరు కొత్త, చెత్త నాయకులు పాత బిచ్చగాళ్ళు తమ పై తీవ్ర విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి ఇప్పటివరకు విద్యార్థి నాయకులుగా పనిచేసే ఉద్యమ నాయకులుగా రాష్ట్ర సాధనలో ప్రధాన భూమిక పోషించిన తమ మీద నిన్న మొన్న రాజకీయాల్లోకి వచ్చి అన్న అన్న అంటూ తమ దగ్గర నమస్తే అని సలాం కొట్టిన వాళ్ళు ఈరోజు తమ గురించి తప్పుగా మాట్లాడడం నవ్వు వస్తుందన్నారు. అదేవిధంగా మమ్మల్ని చోటా మోటా నాయకులని మాట్లాడడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. మళ్లీ ఇలాంటి మాటలు మాట్లాడకుండా నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. తమ పై మానసికంగా మాటలతో దాడి చేసిన వాళ్లను చట్టం పరంగా శిక్షించడానికి ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. తాము రాజకీయంగా రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చుకున్న నాయకులమని ఆ సందర్భంలో కనీసం పదవ తరగతి వాళ్ళు కూడా ఈరోజు విలువల గురించి మాట్లాడడం చాలా సిగ్గుచేటన్నారు. గత పది సంవత్సరాల కాలం నుండి వివిధ పార్టీలలో నిజాయితీగా పని చేస్తూ ప్రజల మన్నులను పొందుతూ అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తూ కుల మత వర్గాలు అనే తేడా లేకుండా అందరితో కలిసి పని చేస్తూ మంచితనంతో ముందుకెళ్తున్నా తమ పై నిన్న మొన్న వచ్చిన కొత్త బిచ్చగాళు ్ళ కొందరు విమర్శించడం వాళ్ళ అజ్ఞానానికి నిదర్శనమని తెలియజేశారు. అదేవిధంగా ఒకప్పుడు కూలి పనికి వెళ్లేవాళు ్ళ ఈరోజు లక్షల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. తమ గిరిజన జాతి అభివృద్ధి, ప్రజల సంక్షేమం మాకు ముఖ్యమని మాయ మాటలు చెబుతూ తండాల నుండి గ్రామాలు, మండలాలోని గిరిజన ప్రజల ఆస్తులను భూములను అక్రమంగా కబ్జాలు చేస్తూ, ప్రభుత్వంతో అవినీతి కార్యకలాపాలు కొనసాగిస్తూ, గిరిజన ప్రజల జీవితాలను బజారున పడేసిన చరిత్ర వాళ్ళది అని తెలియజేశారు. కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుండి భాజపా అభ్యర్థి బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మరియు కాబోయే భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడానికి ఎల్లవేళలా ముందుంటమన్నారు. తెలంగాణ ప్రజల మరియు గిరిజన ప్రజల అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో భాజపా పార్టీ తరపున నికార్సైన గిరిజన నాయకులుగా పనిచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఉచిత అంబలి సేవా కేంద్రం ప్రారంభం

మక్తల్ ఏప్రిల్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: కొత్తసూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి 26వ సంవత్సర వార్షిక అంబలి కేంద్రంను మఖ్తల్ పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదివారం ఉదయం ప్రారంభించారు. కొత్త సూర్యనారాయణగుప్తా ఆధ్వర్యంలో సోదరులు కొత్త శ్రీనివాస్ గుప్తా, కొత్త జగదీశ్ గుప్తా, కొత్త నర్సిములు గుప్తా, డాక్టర్ కిరణ్ తదితరుల సమక్షంలో కొత్తసూగయ్య, రత్నమ్మ చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం, ప్రజలకు ఉచిత అంబలి కేంద్రంను ప్రారంబించారు. గత 2 5 సంవత్సరాల నుంచి అంబలికేంద్రంను మఖ్తల్ పట్టణంలో కొత్త సూగయ్య, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని, దీంతోపాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని, బీదవారికి పుస్తెలు, బొట్టులు, బట్టలు, బియ్యం తదితర వస్తువులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. పేదవిద్యార్థులు చదువుకునేందుకు ఆర్థికసాయం సైతం అందిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపడుతున్న కొత్త సూర్యనారాయణగుప్తా, సోదరులకు పలువురు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కట్టా సురేశ్ గుప్తా, కోళ్ల వెంకటేశ్, గోలపల్లి నారాయణ, కావలి తాయప్ప, వల్లంపల్లి లక్ష్మణ్, నీలప్ప, రహీంపటేల్, రవికుమార్, అమర్, కల్లూరి గోవర్దన్, చందాపూర్ రాములు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా బి ఎల్ వి ప్రవేశ పరీక్ష


కోదాడ /నడిగూడెం: ఏప్రిల్ 21(వాయిస్ టుడే ప్రతినిధి) స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆరవ, ఎనిమిదవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకు నిర్వహించిన బి యల్ వి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 507 మంది విద్యార్థులకు గాను 4 57 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 50 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్, ప్రిన్సిపల్ సిహెచ్. ధన విజయలక్ష్మి తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలో కి అనుమతించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్తు, తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. పరీక్షా కేంద్రం వద్ద 144వ సెక్షన్ విధించారు. పకడ్బందీగా పరీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మానసిక సేవ అనాధ వృద్ధ ఆశ్రమకు వితరణ కార్య క్రమం

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్21) ఆదివారం భద్రాచలంలోని మానవ సేవ అనాధా, వృద్ధ మానసిక దివ్యాంగుల ఆశ్రమంకు వితరణ కార్యక్రమంను చేసిన కొత్తగూడెం ఏరియాలోని పివికే.5 ఇంక్లైన్ ఉద్యోగులు. భద్రాచలంలోని మానవ సేవ అనాధా, వృద్ధ మానసిక దివ్యాంగుల ఆశ్రమంకు వితరణ కార్యక్రమంను రూ. ఒక లక్ష 25 వేల విలువగల ఏసీ, ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్ మరియు ఇతర ముఖ్యమైన నిత్యవసర వస్తువులను వితరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ%శ్రీ% వితరణను పివికే.5ఇంక్లైన్ లో పనిచేయుచున్న ఉద్యోగుల అధికారుల అందరి నెలసరి జీతం నుండి ప్రతి నెలకు 50 రూపాయల చొప్పున సోషల్ వెల్ఫేర్ ఫండ్ కొరకు రికవరీ గత కొంతకాలంగా చేస్తున్నారు. ఆ యొక్క వితరణతో ఈరోజు లక్ష 25 వేల రూపాయల విలువ గల నిత్యవసర వస్తువులను భద్రాచలంలోని మానవ సేవ అనాధా, వృద్ధ మానసిక దివ్యాంగుల ఆశ్రమం ఆర్గనైజర్ సరోజా కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ఎం.షాలేం రాజు హాజరై ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమమునకు రావడం ఎంతో ఆనందంగా ఉందని ఇటువంటి కార్యక్రమంలో ఉద్యోగుల వితరణతో చేయడం హర్షించదగిన విషయము అని పివికే.5ఇంక్లైన్ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ కు మరియు పివికే.5ఇంక్లైన్ ఉద్యోగులకు, సహకరించిన కార్మిక నేతలను అభినందించారు. ఇటువంటి కార్యక్రమములను సింగరేణి సంస్థ ప్రోత్సాహం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు పాటు పివికే.5ఇంక్లైన్ ఏజెంట్ బి.రవీందర్, గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సంక్షేమ అధికారి వి.అజయ్ యూనియన్ ప్రతినిధులు సాయి పవన్ ఏ.ఐ.టీ.యూ.సీ, వై.శంకర్, బోరింగ్ శంకర్ ఐ.ఎన్.టి.యు.సి, విజయగిరి శ్రీనివాస్ సి.ఐ.టి.యు, ఆసిఫ్ హెచ్.ఎం.ఎస్ భూక్య రమేష్, సారయ్య, కే.రమేష్, సాంబమూర్తి, కుమార కృష్ణ సాయి పవన్ దేవ్ సింగ్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు

## తాడిచెట్టు పై పిడుగు పడి మంటలు



వాయిస్ టుడే డోర్నకల్ : డోర్నకల్ టూ ఖమ్మం రహదారి వైపు అకాల వర్షానికి ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండల కేంద్రంలోని మంగళ గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామ శివారు గంగమ్మ తల్లి గుడి వద్ద తాటి చెట్టు పై పిడుగు పడడం జరిగింది పిడుగు పడిన సమయంలో ఖమ్మం నుండి వచ్చే కొందరు వ్యక్తులు గుర్తించడం జరిగింది. చెట్టు కింద ఎవరూ లేపడంతో పెను ప్రమాదం తప్పిందని తాము భయభ్రాంతులకు గురయ్యామని ఖమ్మం నుండి వస్తున్న ప్రయాణికులు తెలియజేశారు.

# సమాజ చైతన్యంలో కవులు, కళాకారుల పాత్ర కీలకం

**మనమ్ వికాస వేదిక ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఘనంగా కవిరాజ్ 56వ కవి సమ్మేళనం**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ వాగ్గేయకారుడు, కవిరాజ్ సాహితీ పురస్కార గ్రహీతశ్రీ సిద్ధార్థ**



సూర్యాపేట జిల్లా లిప్రతినిధి (ఏప్రిల్ 21) : సమాజాన్ని చైతన్యపరచడంలో కవులు, కళాకారులది ప్రముఖ పాత్ర అని ప్రముఖ వాగ్గేయకారుడు, కవిరాజ్ సాహితి పురస్కార గ్రహీత శ్రీ సిద్ధార్థ అన్నారు. ఆదివారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ ఆడిటోరియంలో మనం వికాస వేదిక అధ్యక్షుడు, సాహితీ ప్రియులు పెద్దిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవిరాజ్ 56వ కవి సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నిన్నటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు కవులు, కళాకారులు తమ కవితల ద్వారా రచనల ద్వారా ప్రజలను చైతన్యం చేశారన్నారు. కవి సమ్మేళనాలు ఏదో ఒక సంవత్సరం, రెండు సంవత్సరాలు నిర్వహించి వదిలేస్తారని, 56 సంవత్సరాలుగా కవిరాజ్ కవి సమ్మేళనాలు నిర్వహించడం కవిరాజ్ గొప్పతనానికి, సాహిత్య అభిలాషకు నిదర్శనం అన్నారు. తన కలం ద్వారా ఎన్నో కవితలను రాసిన కవిరాజ్ కవి సమ్మేళనాలను ప్రతి ఏటా మనం వికాస్ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కవి సమ్మేళనాలు కొత్త కవులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా హాజరైన కవులు తమ కవిత్వాలను గద్య పద్య రూపంలో వినిపించారు. అనంతరం ప్రముఖ వాగ్గేయకారుడు, కవి శ్రీ సిద్ధార్థకు కవిరాజ్ 56వ పురస్కారాన్ని కవిరాజ్ చేతుల మీదుగా అందజేసే సత్కరించారు. అలాగే ప్రముఖ కవి, కవి రాజ్ ను కవులంతా కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మనం వికాస్ వేదిక అధ్యక్షులు, సాహితీ ప్రియులు పెద్దిరెడ్డి గణేష్, వికాస్ విద్యాసంస్థల చైర్మన్ కట్టెకోల రాందాస్, ప్రముఖ వ్యాపారవేత్త గండూరి శంకర్, ప్రముఖ కవులు బెల్లి యాదయ్య, పునాస వెంకట్, పుప్పాల కృష్ణమూర్తి, వేముల వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు, తూల శ్రీనివాస్, శీల అవిలేను, సరికొండ నరసింహారాజు, ఏబె ల్ శశి, డాక్టర్ బంటు కృష్ణ, జి వెంకట కృష్ణమాచార్యులు, ఎంసీ రోజా, చకిలం కవిత, మనం వికాస్ వేదిక సభ్యులు, ప్రముఖ న్యాయవాది జె.శశిధర్, గెల్లి అంజన్ ప్రసాద్, చిటిపాక వీరయ్య, సీనియర్ ఆర్టిస్టు శిరం శెట్టి ఆనంద్, బొల్లెద్దు వెంకటరత్నం, కోక రంజిత్, దైదవెంకన్న, పోతుగంటి వీరాచారి తదితరులు పాల్గొన్నారు. కవితలు చదివినవారిలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ఉమ్మెంతల శ్రీహరి రావు స్మారక బహుమతులు బహుమతి ప్రదాత, న్యాయవాది జే శశిధర్ ఆధ్వర్యంలో ప్రధానం చేశారు.



## ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరి!

### డాక్టర్.టి. స్ ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చెయ్యాలి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఏప్రిల్ 21 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్.టి ఎస్.ప్రవీణ్ కుమార్ కళశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ను సొంత పనులకు వాడుకుంటూ వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని సమాచార హక్కు చట్టం పరిరక్షణ నియోజకవర్గ ఇంచార్జి రత్నం సోము ఆరోపించారు. ప్రభుత్వం కళశాలల్లో పొరుగు సేవలు అందించడానికి నియమించుకుంటే ప్రిన్సిపాల్ మాత్రం తన సొంత సేవలు కార్ కడగడానికి, ఇంట్లో సేవలు చేయించుకోవడానికి ఉపయోగిస్తున్నారని చెయ్యని పొరుగు సేవల ఉద్యోగస్తులకు ఇబ్బందులకు గురిచేస్తిన్నారని, కళశాలల్లో పాములు వస్తే చేతితో తెసేయ్యలని, అవమానకరంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ను సొంత పనులకు వాడుకుంటున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు.

## వనికిస్తున్న వీధి కుక్కలు



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 21 ((వాయిస్ టుడే) క్యాతనపల్లి మున్సిపాలిటీ రామాలయం చౌరస్తాలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేశాయి. సుమారు పది కుక్కలు దారిన పోయేవారిని హడలెత్తించాయి. గంటల వ్యవధిలోనే పలువురిని గాయపరిచాయి. స్థానికులు అప్రమత్తం కావడంతో అక్కడినుండి వెళ్లిపోయాయి. బాధితుల్లో కుమ్మం సురేందర్, ప్రైవేట్ ఉద్యోగి, విధులకు వెళుతున్న సింగరేణి కార్మికుడు గాయపడ్డారు. దీంతో జనం భయభ్రాంతులకు గురై ఆ దారిన వెళ్లేందుకు జనం వణికిపోతున్నారు. వీధి కుక్కలు, ఎద్దులు, ఆవులు, వింత వ్యాదులతో వీధుల వెంట, పాఠశాలల వెంట తీరుగుతూ దాడి చేస్తూ జనాలను బయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అంతే కాకుండా బుధవారం సంత, ఆదివారం అంగడి బజార్, సూపర్ బజార్ చౌరస్తా, రామాలయం చౌరస్తా, బి జోన్ సెంటర్, తదితర జన సంచారం కలిగిన రద్దీ ప్రాంతాలలో ఒకదానిపై ఒకటి దాడి చేసుకుంటూ వాహనాలపైకి ప్రజలపైకి వస్తూ ప్రమాదాలు సృష్టిస్తున్నాయి. ఈ ప్రమాదాలలో గాయపడిన వారు ఎందరో ఉన్నారు, అలాగే వాహనాలు కూడా ధ్వంసమైనాయి. వీధి కుక్కల బెడద ను నివారించేందుకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలు కాలనీవాసులు వాపోతున్నారు. వీధుల్లో సంచరించాలంటేనే భయం గుప్పెట్లో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని కాలనీలలోని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ స్పందించి తగు చర్యలు తీసుకొని వీధి కుక్కల బారినుండి పశువుల బారినుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## నస్థాపం చెంది మహిళా ఆత్మహత్య

రామకృష్ణాపూర్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే) ఆడెపు అనిత (40) అనే మహిళ ఆదివారం ఉరివేసుకొని మృతి చెందినట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం రామకృష్ణాపూర్ పట్టణంలోని శాంతి నగర్ కు చెందిన ఆడెపు అనిత చాలా రోజులుగా ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నట్టు హైదరాబాదులో ఉంటున్న తన కుమారుని ఇంటికి రమ్మని పిలిచిన రాకపోవడంతో కుమారునిపై బెంగ డ్వాక్రా మహిళా సంఘం గ్రూపు డబ్బులు కట్టవలసి ఉండగా ఆర్థిక ఇబ్బందులు అధికమవడంతో తరచూ బాధపడుతూ ఉండేది, ఈ క్రమంలో మనస్థాపానికి గురైన మహిళ ఇంటి వెనుకాల ఉన్న చెట్టుకి చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై జి రాజశేఖర్ తెలిపారు.

## పర్వతాపూర్ మైసమ్మ ఆలయం భక్తులతో అధిక రేటును వసూలు చేస్తున్న దుకాణం వ్యాపారస్తులు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఏప్రిల్ 21) నవాబుపేట్ మండలం పరిధిలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం దగ్గర పలు ప్రాంతాల నుండి వస్తున్న భక్తులను ఆలయం ఆవరణలో కొబ్బరి కాయ,పూజా సామాగ్రి పూలదండలు అమ్మే వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారు. తమ ఖజానా నింపుకోవడానికి విచ్చలవిడిగా అధిక రేటులకు అమ్ముకొని పోగు చేసుకుంటున్నారు దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఒక కొబ్బరికాయ కేవలం 25 రూపాయలు ఆ అమ్మాలి కానీ రెండు కొబ్బరికాయలు 60 రూపాయలకు అమ్ముకొని ప్రజలను దోచుకుంటున్నారు అమ్మవారి ఆలయం లోపలికి వచ్చిన భక్తులను అడ్డంగా కట్టెలు కట్టి బలవంతంగా టికెట్ వసూలు చేస్తున్నారు ఈ గుడికి సంబంధిత అధికారు చైర్మన్ , ఈవో కమిటీ నెంబర్ లందరూ ఇందులో భాగ్య సామూలే భక్తులను మోసం చేస్తున్నారు కొబ్బరికాయలు , పూలదండ, పూజా సామాన్, పసుపు కుంకుమ, గుమ్మడికాయ, అమ్మవారి ఆలయంలో అమ్ముతున్నటువంటి వస్తువుల పైన అధికంగా రేట్లు పెంచి ఇష్టానుసారంగా సామాన్య ప్రజలను మోసం చేస్తూ వ్యాపారస్తుల గల్లాలు నింపుకుంటున్నారు ప్రసాదం లడ్డు కూడా నాణ్యత లోపాలు ఉన్నాయని కాకర్లపాడు గ్రామం టి సత్యనారాయణ, టి రాజు, ఇచ్చిన సమాచారం ప్రకారం వీటికి సంబంధిత అధికారు వెంటనే స్పందించి ఆలయం కమిటీ చైర్మన్ కార్యనిర్వహణాధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## మూసాపేట మండలం విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి మన్యం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ జిల్లా: దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట, అడ్డాకుల మండలం కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి కి మద్దతుగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి , ఆధ్వర్యంలో మూసపేట, అడ్డాకుల మండలలా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం... హాజరైన మహబూబ్ నగర్ లోకసభ బి ఆర్ ఎస్ అభ్యర్థి,ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి ,,మాజీ మంత్రివ శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మన్నెశ్రీనివాస్ రెడ్డి ని కారుగుర్తు కు ఓటు వేసి ఆశీర్వదించాలని వారు కోరారు. భారీ మెజారితో గెలిపిస్తారని ఆ ప్రాంతం ప్రజలను కోరారు కార్యక్రమానికి దేవరకద్ర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ మండల్ కార్యకర్తలు పాల్గొన్నారు

## చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 21 (వాయిస్ టుడే) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న సాయమ్మకు ఆర్థిక సహాయం అందించిన ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్. రామకృష్ణాపూర్ పట్టణంలోని గణేష్ నగర్ లో నివాసముంటున్న శివార్ల నాగులు సాయమ్మ దంపతులు గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు.సాయమ్మ గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ కదలని స్థితిలో ఉంది. వారి ఆర్థిక పరిస్థితి బాగోలేక వైద్య చేపించుకోవడానికి డబ్బులు లేక ఇబ్బందికి పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆదివారం వారిని పరామర్శించి పదివేల రూపాయల ఇక సహాయం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి సాయమ్మ చికిత్స కోసం స్పందించవలసిందిగా కోరారు. మా ఆక్ట్ పేదలకు అనాధలకు ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో మా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు భూమేష్, ఉపాధ్యక్షుడు కుమార్, ట్రెజరర్ సురేష్, ప్రచార కార్యదర్శి శరత్ బాబు, సభ్యులు తిరుపతి, శ్రీనివాస్, మహేందర్, మల్లేష్, సంపత్, వెంకటేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.?

## 5 వ షెడ్యూల్డ్ రక్షణకోసం అరుణ్ అన్నకు ఓటు వేద్దాం మహాబుబాద్ ఎంపీ స్థానాన్ని ఆదివాసీలం కైవసం చేసుకుందాం

**ఎంపీ అభ్యర్థి డా “మైపతి అరుణ్ కుమార్**



(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాయిస్ టుడే ఏప్రిల్21) ఆదివారం మహబూబాద్ ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం భాగంగా లో గుండాల మండలం లో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వర రావు అధ్యక్షతన విస్తృత ప్రచారం కొనసాగించారు. వేపలగడ్డ,గుండాల , నర్సాపురం, చీమల గూడెం గ్రామాలలో తిరుగుతూ ప్రధాన పార్టీలు లంబడాలకు టికెట్ ఇచ్చి ఆదివాసీలకు అన్యాయం చేయని,అధిక జనాభా ఓట్లు ఉన్న కూడా పార్టీలు ఆదివాసీలకు ఇవ్వకుండా లంబాడాలకు ఇచ్చి ఆదివాసీలను విస్మరిస్తున్నాయని,ఆదివాసీ హక్కుల చట్టాలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.కాబట్టి ఈ సారి ఆదివాసీలు అందరి తన సింహం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆదివాసీలకు అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు.ఓటు అనే ఆయుధంతో లంబాడీలు టికెట్ ఇచ్చి పార్టీలకు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలనిమహబూబాద్ పార్లమెంట్ ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ఆదివాసీ కూడా గెలలేదని ఆదివాసీలకు వివిధ పార్టీలు టికెట్ ఇవ్వలేదని , మహబూబాద్ ఎంపీ ప్రాంతం లో ఆదివాసీలకు గత 15 సంవత్సరాల కాలం నుండి అన్యాయం చేస్తూఉన్నాయని, లంబాడీల వలన ఆదివాసీల విద్య , ఉపాధి అవకాశాలను అందకుండా చేస్తున్నారని ,నేను గెలిస్తే ఈ ప్రాంత అభివృద్ధి కి సహకరిస్త అని పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తం ,ఆదివాసీ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తను అని,ఆదివాసీలు ఒక్క సారి ఆలోచించి ఓటు ఆదివాసీ అభ్యర్థి ఐన తనకు ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగినది. సనప సుగునరావు, యుకె రామకృష్ణ ,బొౠా వేంకటేశ్వర్లు, మోకాళ్ల వీరస్వామి, సనప సీతారాములు,కొడెం భారత్, పూనమ్ రమనబాబు, సత్యం, కుంజ కృష్ణ పాల్గొన్నారు.